

జై భీమ

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem STRUGGLE FOR JUSTICE TV

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 339 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 10, నవంబర్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

ప్రజల జీవితాల్లో వెలుగులు విరజిమ్మాలి!



- దీపావళి పండుగ దేశానికి వెలుగు
- చెడుపై మంచి సాధించిన విజయం
- చీకటిపై వెలుగు సాధించిన ఘనవిజయం
- దీపావళి ఆకాంక్ష దేశ ప్రజల జీవితాలు బాగుపడాలి
- దేశాన్ని చీకటి అంధకారంలోనికి నెట్టి దీపావళి జరుపుకోవడం సరికాదు.!
- ప్రకృతి విరుద్ధమైన వాతావరణాన్ని తయారు చేయబడును.
- భయంకరమైన టపాసుల శబ్దం సమాజానికి ప్రమాదం.
- దీపావళి బానసంచాల తయారీలో సమాజ కలుషిత పదార్థాలు కలవు.
- పూజలకు ప్రాధాన్యత తగ్గి దివాలి బాంబులు కాల్చుకునే సంస్కృతి పెరిగింది.
- దేశాన్ని పాలిస్తున్న పాలకులు దేశ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారా!.
- వీధి దీపాలు వెలిగించ లేనోళ్లు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతామంటున్నారు.! - డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

దీపావళి అంటే కేవలం దీపాలు వెలిగించడం, బాణసంచా కాల్చడం మాత్రమే కాదు. చెడుపై మంచి, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీక ఈ పండుగ. దేశ ప్రజల జీవితాల్లో అభివృద్ధి వెలుగులు నిండినప్పుడే దీపావళి పండుగకు నిజమైన అర్థం చేకూరుతుంది. నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపలేని పాలకులు పండుగ శుభాకాంక్షలు చెప్పడం ఎంతవరకు సమంజసమని డాక్టర్ బరిగెల శివ ప్రశ్నించారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా రాజకీయ నాయకులు తమ అభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. ఉద్యోగులు, సామాన్యులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని గుర్తుచేశారు. బాణసంచా కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం, శబ్ద కాలుష్యం పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పగలు, ప్రతీకారాలు, విద్వేషాలను విడిచిపెట్టి అందరూ కలిసిమెలిసి పండుగ జరుపుకోవాలని సూచించారు. గ్రామాల్లో వీధి దీపాలు వెలిగించలేని పాలకులు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతామని చెప్పడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. ప్రతి ఇంటా శాంతి, సమాధానం, అభివృద్ధి నెలకొన్నప్పుడే నిజమైన దీపావళి సాధ్యమని పేర్కొన్నారు. - హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

2



ఒకే సంస్థ.. వరుస టెండర్లు..

అధికారుల మౌనానికి మతలాబేమిటో..!?

రూ.1.60 కోట్ల పనుల్లో ఒకే బిడ్ నమోదు..?

ఆరోసారి టెండర్ పిలిచినా ఒక్క సంస్థే పోటీ..


వరంగల్ మున్సిపల్ టెండర్లపై పలు సందేహాలు



4

కోర్టు ధిక్కరణ కేసులో రంగారెడ్డి కలెక్టర్‌కు 6 నెలల జైలు శిక్ష..





తప్పు చేసే అధికారులకు ఇది ఒక హెచ్చరిక!

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన కేసులో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డికి తెలంగాణ హైకోర్టు ఆరు నెలల సాధారణ జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించింది. జస్టిస్ కె.లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. అయితే అప్పీలు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ శిక్ష అమలును నాలుగు వారాల పాటు నిలిపివేసింది. రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సెక్షన్ 22-ఏ ప్రకారం నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న కొన్ని ప్లాట్లను తొలగించాలంటూ బాధితులు గతంలో హైకోర్టును ఆశ్రయించారు. వారి వినతులను పరిశీలించి 60 రోజుల్లోగా నిర్ణయం తీసుకోవాలని 2025 ఆగస్టులో హైకోర్టు కలెక్టర్‌ను ఆదేశించింది. అయితే నిర్దేశిత గడువులోగా నిర్ణయం తీసుకోకపోవడంతో బాధితులు 2025 అక్టోబర్ 15న కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. అనంతరం అధికారులు స్పందించి బాధితుల వినతులను తిరస్కరించారు. కోర్టు ఆదేశాలను గడువులోగా అమలు చేయకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ధర్మాసనం, కలెక్టర్ ఉద్దేశపూర్వకంగా కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించినట్లు నిర్ధారించింది. ఈ నేపథ్యంలో ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. తప్పు చేసే అధికారులకు ఇది ఒక్క ఉదాహరణ మాత్రమే. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజలను ఇబ్బందులకు గురిచేసినా, న్యాయస్థానాల ఆదేశాలను నిర్లక్ష్యం చేసినా పరిణామాలు తప్పవని ఈ తీర్పు స్పష్టం చేస్తోంది. ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత కలిగిన అధికారులు చట్టాన్ని గౌరవించాలి. పదవులు శాశ్వతం కాదు.. అధికారం ఉన్నంత మాత్రాన చట్టానికి ఎవరూ అతీతులు కారు. న్యాయం ముందు అధికారం చిన్నదే.. చట్టం ముందు అందరూ సమానమే!



కొడంగల్ అభివృద్ధికి రూ.9,053 కోట్ల పనులు!

13 కీలక ప్రాజెక్టులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన

రహదారులు, సాగునీటి రంగాలకు భారీగా నిధులు

10 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు రూ.118.80 కోట్లు

వ్యవసాయ కళాశాల నిర్మాణానికి రూ.123 కోట్లు

పారిశ్రామిక, పర్యాటక, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం

2

17 ఏళ్ల నిరీక్షణకు తెర.. కూకట్‌పల్లి ప్లాట్లపై సుప్రీం కీలక ఆదేశాలు

కూకట్‌పల్లి ప్లాట్లపై 17 ఏళ్లుగా కొనసాగుతున్న వివాదం

101 మందికి నవంబర్ 23లోగా రిజిస్ట్రేషన్ చేయాలని సుప్రీం ఆదేశం

కొనుగోలుదారులకు అత్యున్నత న్యాయస్థానంలో భారీ ఊరట

14 శాతం వడ్డీ వసూలుపై హైకోర్టుదే తుది నిర్ణయమని స్పష్టీకరణ

కేసు తేలే వరకు ఆస్తులు అమ్మరాదని ఇరువర్గాలకు ఆంక్షలు

6

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

దౌల్తాబాద్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభం.. సీఎం రేవంత్ రెడ్డికి సంపత్ గ్రామస్తుల శుభాకాంక్షలు



జై భీమ్ న్యూస్ (వికారాబాద్) జిల్లా కొడంగల్ నియోజకవర్గం, దౌల్తాబాద్

గ్రామీణ విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని చాటిచెప్పేలా దౌల్తాబాద్ మండల కేంద్రంలో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించారు. కొడంగల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆదివారం దౌల్తాబాద్‌లో కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంపత్ గ్రామస్తులు పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అందుబాటులోకి రావడం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరమని, ఉన్నత విద్యను అభ్యసించేందుకు మెరుగైన అవకాశాలు కల్పించడంలో ఈ కళాశాల కీలక పాత్ర పోషిస్తుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యా రంగ అభివృద్ధితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని సంపత్ గ్రామస్తులు పేర్కొన్నారు.

టౌన్ ప్లానింగ్‌లో 22 మంది బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ల మిస్టరీ!

ఎల్.ఓ. కనుసన్నల్లో ప్రత్యేక సమావేశాలు..
విధుల వేళలు దాటినా కొనసాగుతున్న వ్యవహారాలు
ఫైళ్ల పరిష్కారం వెనుక ఆర్థిక లావాదేవీల ఆరోపణలు..
విచారణకు డిమాండ్



వరంగల్ । నవంబర్ 9 । జై భీమ్ న్యూస్

వరంగల్ బల్దియా టౌన్ ప్లానింగ్ విభాగంలో ఎల్.ఓ. వ్యవహారశైలి, 22 మంది ప్రొబేషనరీ బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ల రాకపోకలు ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. హెడ్ ఆఫీస్‌లోని లీగల్ సెల్‌కు ఈ 22 మంది ప్రతిరోజూ రావడం, ఎల్.ఓ.తో ప్రత్యేకంగా సమావేశం కావడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటన్నది అంతుచిక్కని వ్యవహారంగా మారింది. ఎల్.ఓ. ఉదయం ఏ సమయానికి కార్యాలయానికి వస్తున్నారు, సాయంత్రం ఎప్పుడు వెళ్తున్నారు, వారంలో ఎన్ని రోజులు విధులకు హాజరవుతున్నారు అనే వివరాలతో పాటు, విధి సమయం ముగిసిన తర్వాత సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు, అవసరమైతే 10:30 గంటల వరకు కూడా 22 మంది బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లతో సమావేశాలు నిర్వహిస్తున్నారనే ప్రచారంపై స్పష్టత రావాలి. ఆ సమావేశాల్లో ఏ అంశాలు చర్చకు వస్తున్నాయి, ఎవరికి ఎలాంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి, వారికి వస్తున్నటువంటి ఫిర్యాదుల వివరాలు ఏమిటి, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలేమిటి అనే అంశాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలి. విధులను పర్యవేక్షించాల్సిన అధికారి, ప్రొబేషనరీ సిబ్బందితో ఇంతటి సాన్నిహిత్యంతో వ్యవహరించడం వెనుక ఉన్న అధికారిక కారణాలను వెల్లడించాల్సిన అవసరం ఉంది. మరోవైపు, అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న అడ్వకేట్‌కు ప్రమాదం జరిగినప్పుడు 22 మంది బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు కలిసి పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందించారనే ప్రచారం, లీగల్ సెల్‌లో ఆయనకు లభిస్తున్న ప్రాధాన్యతపై కూడా విచారణ జరగాలి, లీగల్ సెల్లో ఏ పని కావాలన్నా ఈ ఔట్సోర్సింగ్ అధికారిని కలవాలి, తనకు నమస్తే పెట్టాలి లేదు అంటే వారి పని జరగదు, అలాగే ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు, భవన నిర్మాణ అనుమతుల ఫైళ్ల పరిష్కారం, వాటికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై వస్తున్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ఫిర్యాదుదారుల నుంచి కొంత మొత్తంలో వసూలు చేసి, అందులో కొంత మొత్తాన్ని ఎల్.ఓ.కు, మరికొంత అవుట్‌సోర్సింగ్ అడ్వకేట్‌కు అందిస్తున్నారనే ప్రచారంలో వాస్తవమెంత అనేది ఆధారాలతో తేల్చాలి. ఫైళ్లు వేగంగా క్లియర్ కావడానికి ఏదైనా అక్రమ ఆర్థిక వ్యవస్థ పనిచేస్తోందా అనే కోణంలోనూ విచారణ అవసరం. ఎల్.ఓ. హాజరు రిజిస్టర్, 22 మంది ఇన్‌స్పెక్టర్ల విధుల వివరాలు, లీగల్ సెల్ కేసుల రికార్డులు, కార్యాలయ సమయం తర్వాత జరిగిన సమావేశాలు, ఫైళ్ల కదలికలు, ఆర్థిక లావాదేవీలపై బల్దియా కమిషనర్ సమగ్ర విచారణ చేపట్టాలి. అధికారుల కనుసన్నల్లో నడుస్తున్నది ప్రజాసేవా వ్యవస్థనా, లేక వ్యక్తిగత ప్రయోజనాలకు సంబంధించిన వ్యవహారమా అనేది తేలాలి. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. టౌన్ ప్లానింగ్‌లో పారదర్శకతకు పెద్దపీట వేయాలి.

ఇస్కాన్ స్వామీజీలకు ఘన స్వాగతం

హైదరాబాద్ : బంజారాహిల్స్‌లోని హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్‌లో 'సాధు స్వాగతం' పేరుతో విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల సన్యాస దీక్ష స్వీకరించిన పరమ పూజ్య అమితాసన కృష్ణ స్వామి, సత్య గౌర చంద్ర స్వామి, శ్రీధామ కృష్ణ స్వామిలకు భక్తులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ముగ్గురు స్వామీజీలు భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనాలు అందించారు. ఒకే వేదికపై ముగ్గురు ప్రముఖ స్వామీజీల దర్శనం, వారి అమూల్యమైన సందేశాలు వినే అవకాశం లభించడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రజల జీవితాల్లో వెలుగులు విరజిమ్మాలి

దీపావళి పండుగ దేశానికి వెలుగు చెడుపై మంచి సాధించిన విజయం చీకటిపై వెలుగు సాధించిన ఘనవిజయం దీపావళి ఆకాంక్ష దేశ ప్రజల జీవితాలు బాగుపడాలి దేశాన్ని చీకటి అంధకారంలోనికి నెట్టి దీపావళి జరుపుకోవడం సరికాదు.! ప్రకృతి విరుద్ధమైన వాతావరణాన్ని తయారు చేయబడును. భయంకరమైన టపాసుల శబ్దం సమాజానికి ప్రమాదం. దీపావళి బానసంచాల తయారీలో సమాజ కలుషిత పదార్థాలు కలవు. పూజలకు ప్రాధాన్యత తగ్గి దివాలి బాంబులు కాల్చుకునే సంస్కృతి పెరిగింది. దేశాన్ని పాలిస్తున్న పాలకులు దేశ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారా!. వీధి దీపాలు వెలిగించ లేనోళ్లు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతామంటున్నారు.!
డాక్టర్ బరిగెల శివ



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

దీపావళి పండుగ సందర్భంగా దేశ ప్రజల జీవితాల్లో అభివృద్ధి వెలుగులు నిండాలని డాక్టర్ బరిగెల శివ ఆకాంక్షించారు. భారతీయులు ఆనందోత్సవంలో జరుపుకునే పండుగలలో దీపావళి పండుగ ప్రధానమైనదని పేర్కొన్నారు. బాణసంచాలు పేలుస్తూ చీకటిని జయించిన వెలుగును, చెడును జయించిన మంచిని నిదర్శనంగా తీసుకొని పండుగ వాతావరణం ఘనంగా నిర్వహించుకుంటారని తెలిపారు. మొత్తంమీదుగా దేశంలో నిజాయితీపై చెడు విస్తారంగా పాకిపోయి నిజాయితీని ఓడిస్తూ చెడు గెలుస్తుందని దానికి నిదర్శనంగా దేశంలో జరుగుతున్న వందలాది సన్నివేశాలు వేలాది సంఘటనలు బయల్పరుస్తున్నాయని స్పష్టం చేశారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం కోసం ప్రభుత్వాల ప్రయాస పనికిరాకుండా పోతుందని ప్రజలను అభివృద్ధి చేసే క్రమంలో రాజకీయ నాయకులు పడుతున్న ప్రయాస కేవలం రాజకీయ నటనగా మాత్రమే మారిపోయి ప్రజాభివృద్ధి అనేది అందనంత దూరాన ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రభుత్వంపై ప్రశ్నిస్తే ఉద్యోగాలకు పనికిరారు అనే భయపెట్టే సాంకేతాలను అమలుపరుస్తున్న ప్రభుత్వాలు నిజాయితీని పాటిస్తున్నాయని ఏ విధంగా చెప్పగలమన్నారు. ప్రభుత్వాలపై తిరుగుబాటుతనంతో పోరాటాలు చేసి తమ హక్కులను కాపాడుకునే ప్రజల పట్ల కఠినమైన శిక్షలు విధిస్తున్న ప్రభుత్వాలు నిజాయితీని పాటిస్తున్నాయని ఏ విధంగా చెప్పగలవన్నారు. నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నిండలేనప్పుడు దీపావళి పండుగను ఏ విధంగా జరుపుకోగలరని నిలదీశారు. అసలు కైతే దీపావళి పండుగను రాజకీయ నాయకులు మాత్రమే ఘనంగా జరుపుకుంటూ సోషల్ మీడియా మాధ్యమాల్లో ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని దీపావళి పండుగ ప్రజలను వెలుగులతో నింపాలని శుభాకాంక్షలు తెలియజేస్తున్న సందర్భంలో భారత దేశ పాలనలో ప్రజలను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలను చేపడుతున్న రాజకీయ నాయకులు, నేరస్తులుగాను అవినీతిపరులుగాను రేపిస్టులుగాను కక్షులను ప్రేరేపించే వ్యక్తిత్వం కలవారుగాను ప్రజలను మోసగించే వాళ్ళగానూ ప్రజలపై పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్న వ్యక్తులుగాను పలు విధాలుగా చలామణి అవుతూ వాళ్ళ అభివృద్ధి మాత్రమే పెంపొందించుకుంటూ ప్రజల జీవితాలకు వెలుగులు వెదజిమ్మాలని ప్రకటనల ద్వారా తెలియజేస్తుండడం బాధాకరమన్నారు. దేశంలో సామాన్య మానవునికి సైతం సమాన హక్కులు ఉంటాయని అంగీకరించిన ప్రభుత్వాలు ప్రజాప్రతినిధులు నాయకులు మాత్రమే దేశ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసే హక్కులు కలవన్నారు. దేశంలో నిజాయితీగా పనిచేసే న్యాయమూర్తులు, పోలీస్ అధికారులు, ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేయడం వల్ల ప్రజలలో నూతన ఉత్తేజాన్ని నింపే ప్రయత్నం చేయగలుగుతున్నారని అదే సందర్భంలో ప్రజలకు తోడ్పాటు అందించే బాధ్యత తమపై ఉందని బలమైన సందేశాన్ని ప్రజలకు తెలియజేయడం కోసం సోషల్ మీడియా మాధ్యమాల్లో దేశ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేయడంలో అధికారుల ఆత్మగౌరవం దాగి ఉందని బలంగా చెప్పగలమన్నారు. ప్రజల జీవితాల్లో ఎవరైతే అభివృద్ధి వెలుగులను నిజాయితీగా నింపగలుగుతారో వాళ్లు మాత్రమే దీపావళి పండుగను జరుపుకునే హక్కులు కలవాల్లుగా భావించాల్సి ఉంటుందన్నారు. రాజకీయ నాయకులకు ప్రజలకు మధ్య అభినవభావమైన సంబంధాలను పెంపొందించే పండుగలో దీపావళి పండుగ ప్రధానమైనదని చెప్పుకునే సందర్భంలో ప్రతి ఇంట దీపావళి జరిగించబడాలంటే ప్రతి ఇంటిలో శాంతి సమాధానం అభివృద్ధి నెలకొల్పబడాలని అలాంటి వాతావరణంలో మాత్రమే వెలుగులతో కూడిన దీపావళి పండుగను జరుపుకోగలరని భావించాల్సి ఉంటుందన్నారు. దీపావళి పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న బాణాసంచాల తయారీలో వాతావరణాన్ని కలుషితం చేసే సాంకేతిక పదార్థాలు ఉన్నాయని వాటిని అధిక మోస్తారులో పేల్చడం వల్ల వాతావరణం కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఇప్పటికే అత్యున్నత న్యాయస్థానాలు వాటిని నిర్మూలించాలని ఉత్తర్వులు జారీ చేయడం దేశ ప్రకృతిని దేశ వాతావరనాన్ని రక్షించుకునే ప్రధానమైన ఉద్దేశం కనపరచాయన్నారు.

నిజమైన దీపావళికి నిదర్శనం..

పక్క వాళ్ళ జీవితాలను నాశనం చేయాలని దుర్బుద్ధి కలిగి నిజమైన దీపావళి పండుగకు అర్థం లేకుండా చేయగలిగే వ్యక్తులు సమాజంలో ఎక్కువగా పేరుకుపోయారని అలాంటి వారి వల్ల దీపావళి పండుగకు అర్థం లేకుండా పోతుందన్నారు. ప్రభుత్వ వ్యవస్థలలో అధికారులుగా ఉన్నటువంటి ఉన్నతాధికారులు వాళ్లు చూపిస్తున్న వ్యక్తిగత స్వార్థం వలన ఉద్యోగుల జీవితాల్లో చీకటిని నింపి వెలుగులతో కూడిన పండుగను జరుపుకోమని ఉద్యోగులకు సందేశం ఇవ్వడం ఎంత సిగ్గు కరంమో వాళ్ళ మనస్సాక్షిని గద్దించుకొని ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ప్రజల జీవితాలలో కరుడుగట్టిన కష్టాలను నింపి ఆనందంగా దీపావళి పండుగను జరుపుకోమని సందేశం ఇస్తున్న ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకుల ఆలోచనలు దీపావళి పండుగ సందేశానికి ఎంత విరుద్ధంగా ఉన్నాయో జ్ఞాపకం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పండుగ వాతావరణం అంటే ప్రతి ఒక్కరికి ఆనందమైనప్పటికీని వాళ్ల వాళ్ల జీవితాల్లో ఉన్నటువంటి జీవన విధానాలను బట్టి పరిస్థితుల విధానాలను బట్టి సమస్యల విధానాలను బట్టి పండుగను జరుపుకోగలరని గమనించాల్సి ఉందన్నారు.నిజమైన పండుగకు నిదర్శనాన్ని తెలియజేసే క్రమంలో పగలు ప్రతికారాలు విద్వేషాలు రాగద్వేషాలు అంతరించిపోయి అందరూ కలిసికట్టుగా ఏక మనసుతో జరుపుకునే ఒక గొప్ప సామాజిక పండుగలాగా భావించాల్సి ఉంటున్న సందర్భంలో దేశంలో నెలకొన్న గడ్డు పరిస్థితిలను ముందు పెట్టుకొని దేశ ప్రజలు దీపావళి పండుగను ఏ విధంగా జరుపుకోవాలో తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది గ్రామాల్లో వేలాది నగరాల్లో వందలాది పట్టణాల్లో వీధి దీపాలను వెలిగించలేని పాలకులు దేశ ప్రజల జీవితాల్లో మాత్రం వెలుగులు నింపుతామని అబద్దపు సాకులతో ప్రజలను మభ్యపెట్టడం నిజమైన దీపావళి పండుగ సారాంశం ఉద్దేశం కాదన్నది మాత్రం తప్పకుండా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.

దీపావళి పండుగ ప్రత్యేకతలు..

దీపావళి అనేది భారతీయులు అత్యంత వైభవంగా జరుపుకునే అతిపెద్ద పండుగ. చెడుపై మంచి, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారు.

దీపావళి పండుగ ముఖ్య ప్రత్యేకతలు..

1. దీపాల అలంకరణ (వెలుగుల పండుగ)

మట్టి ప్రమిదలు: ఈ పండుగ రోజున ప్రతి ఇల్ జనరిక్ లూ ప్రమిదలతో, రంగురంగుల విద్యుత్ దీపాలతో కాంతులీనుతుంది.

చీకటిని తరిమికొట్టడం: అజ్ఞానమనే చీకటిని తొలగించి, జ్ఞానమనే వెలుగును నింపడానికి సూచనగా దీపాలను వెలిగిస్తారు.

2. లక్ష్మీ పూజ (సిరిసంపదలు)

ధనలక్ష్మి ఆరాధన: దీపావళి అమావాస్య పర్వదినాన ఇళ్లలో, వ్యాపార సంస్థలలో లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

సుఖసంతోషాలు: లక్ష్మీదేవి అనుగ్రహం వల్ల అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలుగుతాయని భక్తుల నమ్మకం.

3. బాణసంచా కాల్చడం (టాపాసులు)

ఆనందోత్సాహాలు: చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి రాత్రి వేళల్లో టపాసులు, కాకరపువ్వొత్తులు, చిచ్చుబుడ్లు కాలుస్తూ సంతోషంగా గడుపుతారు.

4. పిండివంటలు మరియు మిఠాయిలు

తీపి పంపకాలు: ఈ పండుగకు రకరకాల పిండివంటలు, మిఠాయిలు (స్వీట్స్) తయారు చేస్తారు. బంధుమిత్రులకు వీటిని పంచిపెడుతూ శుభాకాంక్షలు తెలుపుకుంటారు.

5. కొత్త బట్టలు, కానుకలు

నూతన వస్త్రాలు: దీపావళి రోజున అందరూ తలస్నానం చేసి కొత్త బట్టలు ధరిస్తారు.

బహుమతులు: స్నేహితులకు, కుటుంబ సభ్యులకు కానుకలు (గిఫ్ట్స్) ఇచ్చుకోవడం ఈ పండుగలో ఒక ప్రత్యేక ఆచారం.

6. రంగురంగుల ముగ్గులు (రంగోలి)

సరికొత్త కళలు: ఇంటి ముంగిట రంగురంగుల రంగవల్లులు (ముగ్గులు) దిద్ది, వాటి మధ్యలో దీపాలను అలంకరిస్తారు. ఇది లక్ష్మీదేవికి స్వాగతం పలకడానికి సంకేతం.

7. చారిత్రక ప్రాధాన్యత (పురాణ గాథలు)

నరకాసుర వధ: శ్రీకృష్ణుడు, సత్యభామల చేతిలో నరకాసురుడు అంతమొందినందుకు ఆనందంగా మరుసటి రోజు దీపావళి జరుపుకుంటారు.

శ్రీరాముని పునరాగమనం: ఉత్తర భారత దేశంలో శ్రీరాముడు రావణాసురుడిని వధించి, 14 ఏళ్ల వనవాసం తర్వాత సీతాసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు ప్రజలు దీపాలు వెలిగించి స్వాగతం పలికారని నమ్ముతారు. దీపావళి అంటే కేవలం బాణసంచా కాల్చడం మాత్రమే కాదు, పగలు, ద్వేషాలను మరిచిపోయి అందరూ కలిసికట్టుగా, ఆనందంగా జరుపుకునే ఒక గొప్ప సామాజిక పండుగ. ఇలా ప్రధాన ప్రత్యేకతలను అనుసరిస్తూ జరుపుకునే పండుగను దేశవ్యాప్తంగా ఎంతమంది నిజాయితీగా జరుపుకుంటున్నారో ఎంతమంది అపహస్యంగా జరుపుకుంటున్నారో వాళ్ల వాళ్ల భక్తిశ్రద్ధలపై వాళ్ల వాళ్ల జీవిత విధానాలపై ఆధారపడి ఉంటుందని తెలియజేశారు.

ఎస్ఐ ప్రవీణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీఎంపీఎస్ నాయకులు

వర్ధన్నపేట(జై భీమ్ న్యూస్)



వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన భోగం ప్రవీణ్‌ను సోమవారం తెలంగాణ మాదిగ ప్రజా సమితి (టీఎంపీఎస్) నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడ స్వామి మాదిగ ఎస్ఐ ప్రవీణ్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేడ స్వామి మాదిగ మాట్లాడుతూ, వర్ధన్నపేట మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఎస్ఐ ప్రత్యేక కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందిస్తూ, ప్రజలకు పోలీసులకు మధ్య సత్సంబంధాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎంపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరు సుధాకర్ మాదిగ, నల్ల చేరాలు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి జన్ను సంజీవ మాదిగ, వరంగల్ ఇన్‌చార్జి గోల్కొండ శ్రీను మాదిగ, బొడ్డు యాదగిరి, గజ్జెల రంజిత్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బొడ్డు రమణ, గజ్జెల బాబు, కొత్తూరు అంజి, గడ్డం రాజు, బొడ్డు మున్నా తదితరులు పాల్గొన్నారు.

ఒకే సంస్థ.. వరుస టెండర్లు..

అధికారుల మౌనానికి మతలాబేమిటో..!?
రూ.1.60 కోట్ల పనుల్లో ఒకే బిడ్ నమోదు..?
ఆరోసారి టెండర్ పిలిచినా ఒక్క సంస్థే పోటీ..
వరంగల్ మున్సిపల్ టెండర్లపై పలు సందేహాలు

గ్రేటర్ వరంగల్ , 9 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల టెండర్ల ప్రక్రియపై పలు సందేహాలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా కాజీపేట డివిజన్ 48లోని దర్గా ప్రాంతంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు లాండ్రోమాట్ నుంచి ట్రాన్స్‌ఫర్ స్టేషన్ వరకు చేపట్టనున్న స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనుల టెండర్ల వివరాలు ఆసక్తికరంగా మారాయి. 2026 జూన్‌లో కాజీపేట డివిజన్ 48లోని దర్గా ప్రాంతంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి రూ.40 లక్షల అంచనా వ్యయంతో టెండర్లు ఆహ్వానించారు. అయితే ఈ పనికి కేవలం ఒక్క బిడ్ మాత్రమే నమోదైనట్లు అందుబాటులో ఉన్న రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఎం/ఎస్ కేదారినాథ్ ప్రాజెక్ట్స్ సంస్థ రూ.30.67 లక్షలకు ఈ పనిని దక్కించుకున్నట్లు సమాచారం. ఇదే సంస్థకు సంబంధించి మరో కీలకమైన



పని కూడా చర్చనీయాంశంగా మారింది. లాండ్రోమాట్ నుంచి ట్రాన్స్‌ఫర్ స్టేషన్ వరకు రూ.1.20 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టాల్సిన స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణానికి ఐదుసార్లు టెండర్ ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో ఆరోసారి టెండర్ పిలిచినట్లు రికార్డులు సూచిస్తున్నాయి. ఈసారి కూడా ఒక్క బిడ్ మాత్రమే నమోదై, అదే సంస్థకు పని కేటాయించినట్లు సమాచారం.

అసలు సందేహాలు ఇవే!

రూ.40 లక్షల పనికి ఒక్క బిడ్ మాత్రమే ఎందుకు నమోదైంది? రూ.1.20 కోట్ల పనికి ఐదుసార్లు టెండర్ ప్రక్రియ ముందుకు సాగకపోవడానికి కారణాలేమిటి? ఆరోసారి కూడా ఒక్క సంస్థ మాత్రమే పోటీలో నిలవడం వెనుక పరిస్థితులేమిటి? టెండర్ నిబంధనలు కాంట్రాక్టర్లకు అనుకూలంగా ఉన్నాయా? లేక ఇతర కారణాలున్నాయా? అంచనా వ్యయాలు, టెండర్ ధరలు, పనుల కేటాయింపులపై అధికారులు పారదర్శకత పాటించారా?

అధికారులు సమాధానం చెప్పాలి!

ప్రజాధనంతో చేపట్టే అభివృద్ధి పనుల్లో పోటీ, పారదర్శకత, నాణ్యత అత్యంత కీలకం. ఒక్క బిడ్ నమోదైనంత మాత్రాన అక్రమాలు జరిగినట్లు నిర్ధారించలేం. అయితే వరుసగా ఒకే సంస్థకు పనులు దక్కడం, ఐదుసార్లు టెండర్ ప్రక్రియ ముందుకు సాగకపోవడం వంటి అంశాలపై సంబంధిత అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాల్సిన అవసరం ఉంది.టెండర్ నోటిఫికేషన్లు, బిడ్‌ల వివరాలు, సాంకేతిక అర్హతలు, అగ్రిమెంట్ విలువలు, వర్క్ ఆర్డర్లు, పనుల ప్రస్తుత స్థితిగతులను బహిర్గతం చేస్తే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి. ప్రజాధనానికి జవాబుదారీతనం ఎక్కడ? టెండర్లలో పారదర్శకతకు భరోసా ఎవరు? జై భీమ్ న్యూస్ । ప్రత్యేక పరిశోధనాత్మక కథనం.

హసన్‌పర్తిలో వివాహిత మహిళ అదృశ్యం.. కేసు నమోదు

ఉద్యోగం విషయంలో భార్యాభర్తల మధ్య మనస్పర్థలు..
తెల్లవారుజామున ఇంటి నుంచి వెళ్లిన సరిత

హసన్‌పర్తి, నవంబర్ 9(జై భీమ్ క్రైమ్ న్యూస్)

హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో వివాహిత మహిళ అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. హసన్‌పర్తికి చెందిన పోతరాజు స్వామి భార్య సరిత (43) కనిపించకుండా పోవడంతో భర్త పోలీసులను ఆశ్రయించాడు. పోలీసుల వివరాల ప్రకారం.. సరిత గత ఆరేళ్లుగా కిట్స్ కళాశాలలో ఉద్యోగం చేస్తోంది. అయితే ఆమె ఉద్యోగానికి వెళ్లే విషయంలో భార్యాభర్తల మధ్య కొంతకాలంగా మనస్పర్థలు కొనసాగుతున్నాయి. ఉద్యోగం మానేయాలని భర్త కోరుతుండటంతో గత నెల రోజులుగా ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో నవంబర్ 4వ తేదీ రాత్రి కూడా ఇదే విషయమై భార్యాభర్తల మధ్య చర్చ జరగగా, మరుసటి రోజు నవంబర్ 5వ తేదీ తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో సరిత ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది. అప్పటి నుంచి ఆమె ఆచూకీ తెలియకపోవడంతో పాటు, మొబైల్ ఫోన్లు కూడా స్విచ్ఛాఫ్ వస్తున్నాయని భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అదృశ్యమైన సమయంలో సరిత గులాబీ రంగు చీర ధరించి ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పోతరాజు స్వామి ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా సరిత ఆచూకీ తెలిసినవారు లేదా ఎక్కడైనా గుర్తించినవారు వెంటనే 8712685015 నంబర్‌లో హసన్‌పర్తి పోలీసులను సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ ఏ. మహేందర్ కోరారు.



పోగొట్టుకున్న 5 సెల్‌ఫోన్లను బాధితులకు అప్పగించిన హనుమకొండ పోలీసులు

సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ల గుర్తింపు
యజమానులకు అందజేసిన డీసీపీ దారా కవిత



హన్మకొండ, నవంబర్ 9(జై భీమ్ క్రైమ్ న్యూస్)

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను గుర్తించి బాధితులకు తిరిగి అందించడంలో హనుమకొండ పోలీసులు చొరవ చూపారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించిన ఐదు సెల్‌ఫోన్లను సోమవారం వాటి యజమానులకు తిరిగి అప్పగించారు. హనుమకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత బాధితులకు సెల్‌ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను గుర్తించే అవకాశం ఉందని, ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను గుర్తించి బాధితులకు తిరిగి అందించేందుకు పోలీసులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఏసీపీ నరసింహారావు, హనుమకొండ ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్, సీఈఐఆర్ పోర్టల్ నిర్వాహకుడు కానిస్టేబుల్ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం..

కొమురం భీమ్ ఆసిఫాబాద్

సిర్పూర్ మండలం దుబ్బగూడలో ఎల్ములే మోహన్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. కుటుంబ సభ్యులు వ్యవసాయ పనుల కోసం బయటకు వెళ్లిన సమయంలో ప్రమాదం జరగడంతో మంటలు వేగంగా వ్యాపించి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లోని వస్తువులు, ధాన్యం కాలిపోయాయి. ఏడాది పాటు కష్టపడి సంపాదించిన రూ.2.5 లక్షల నగదు కూడా అగ్నికి ఆహుతైంది. సమాచారం అందుకున్న ఎస్సై వెంకటేష్ ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై విచారణ చేపట్టారు.

బల్గూరి మహేందర్ రావుకు డాక్టరేట్

హన్మకొండ, నవంబర్ 9 (జై భీమ్ న్యూస్)



కాకతీయ విశ్వవిద్యాలయం వాణిజ్యశాస్త్రం, వ్యాపార నిర్వహణ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి బల్గూరి మహేందర్ రావుకు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. విభాగ ఆచార్యులు ప్రొఫెసర్ పి. వరలక్ష్మి పర్యవేక్షణలో బల్గూరి మహేందర్ రావు 'సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పనితీరుపై సంస్కరణల ప్రభావం – వరంగల్ జిల్లాలో ఎంపిక చేసిన పరిశ్రమలపై అధ్యయనం' అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. పరిశ్రమల పనితీరుపై వివిధ సంస్కరణల ప్రభావాన్ని అధ్యయనం చేస్తూ ఆయన ఈ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ బల్గూరి మహేందర్ రావు ప్రస్తుతం హనుమకొండ జిల్లా పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్ర సహాయ ఆచార్యుడిగా విధులు నిర్వహిస్తున్నారు. అధ్యాపక వృత్తిలో కొనసాగుతూనే ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ బల్గూరి మహేందర్ రావును అభినందించారు. భవిష్యత్తులో విద్యా, పరిశోధనా రంగాల్లో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో లైంగిక వేధింపు ఘటన


బీసీపై మహిళా ప్రొఫెసర్ సంచలన ఆరోపణలు,
అర్ధరాత్రి వాట్సాప్ కాల్స్తో వేధింపులు..
మానవ హక్కుల కమిషన్ను ఆశ్రయించిన బాధితురాలు

హైదరాబాద్, నవంబర్ 9(జై భీమ్ న్యూస్) :

రాజేంద్రనగర్లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో లైంగిక వేధింపుల ఆరోపణలు కలకలం రేపాయి. యూనివర్సిటీ వీసీ ఫ్ జానయ్య తనను వ్యక్తిగతంగా, అసభ్యకరమైన వ్యాఖ్యలతో వేధించేవారని మహిళా ప్రొఫెసర్ తేజస్విని సంచలన ఆరోపణలు చేశారు. కార్యాలయంలోకి పిలిచే ముందు సెల్ఫోన్లు బయట పెట్టించి, శరీర భాగాల గురించి అభ్యంతరకరంగా మాట్లాడేవారని ఆమె ఆరోపించారు. అర్ధరాత్రి వేళల్లో సైతం వాట్సాప్ కాల్స్ చేసి మానసికంగా వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తి నుంచి ఇలాంటి వేధింపులు ఎదురవుతున్నా పలుమార్లు మౌనంగా భరించానని, చివరకు వేధింపులు భరించలేక పోలీసులను ఆశ్రయించినా స్పందన లేకపోవడంతో మానవ హక్కుల కమిషన్ను ఆశ్రయించారు.

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో భారీ బదిలీలు!

ఒకేసారి 15 మంది ఎస్సైల స్థానచలనం.. కమిషనర్ ఎన్. శ్వేత ఉత్తర్వులు జారీ
పరిపాలనా కారణాలతో బదిలీలు.. తక్షణమే కొత్త స్థానాల్లో విధుల్లో చేరాలని ఆదేశాలు
హసన్‌పర్తి, ఆత్మకూరు, సుబేదారి, జనగామ, నర్సంపేట సహా పలు పోలీస్‌స్టేషన్లలో మారిన అధికారుల పోస్టింగ్‌లు



వరంగల్, నవంబర్ 9 (జై భీమ్ క్రైమ్ న్యూస్)

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ శాఖలో భారీ స్థాయిలో బదిలీలు చోటుచేసుకున్నాయి. పరిపాలనా కారణాల దృష్ట్యా ఒకేసారి 15 మంది పోలీస్ సబ్‌ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయం నుంచి నవంబర్ 9, 2026న ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అధికారిక ఉత్తర్వుల ప్రకారం ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పి. తిరుపతిని కొడకండ్ల పోలీస్‌స్టేషన్‌కు, జనగామ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఎన్. చెన్న కేశవులును తరిగొప్పుల పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. వరంగల్ సీసీఆర్‌బీలో పనిచేస్తున్న ఎం. రమేష్‌ను పీసీఆర్ వరంగల్‌కు బదిలీ చేయగా, పీసీఆర్‌కు అనుబంధంగా సీసీఆర్‌బీలో విధులు నిర్వహిస్తున్న కే. హరికృష్ణను సీసీఆర్‌బీ వరంగల్‌కు బదిలీ చేశారు. కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఏ. కల్యాణ్ కుమార్‌కు వరంగల్ సీటీసీలో పోస్టింగ్ కేటాయించారు. మిల్స్ కాలనీ పోలీస్‌స్టేషన్‌తో పాటు ఏహెచ్‌టీయూకు అనుబంధంగా పనిచేస్తున్న టి. శ్రావణిని సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. సీసీఎస్ వరంగల్‌లో పనిచేస్తున్న నైనాల నాగభూషణం అలియాస్ నాగేష్‌కు హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో పోస్టింగ్ కల్పించారు. వరంగల్ పోలీస్ రిజర్వ్ విభాగంలో పనిచేస్తున్న చి. రవికుమార్‌ను జనగామ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. హనుమకొండ ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న ఎం.డి. ఫసియుద్దీన్‌కు సీసీఎస్ వరంగల్‌లో పోస్టింగ్ కేటాయించగా, సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న డి.వి. ఫణిని హనుమకొండ ట్రాఫిక్ విభాగానికి బదిలీ చేశారు. మట్వాడ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న డి. సాంబయ్యను కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. అదేవిధంగా పీసీఆర్ వరంగల్‌లో పనిచేస్తున్న ఎం. శంకర్‌కు మడికొండ పోలీస్‌స్టేషన్‌లో, ఎం. కుమారస్వామికి ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో పోస్టింగ్ కేటాయించారు. పీసీఆర్ వరంగల్‌లో విధులు నిర్వహిస్తున్న టి. కృష్ణమూర్తిని సీబీఎస్ వరంగల్‌కు, జి. రామకృష్ణాచారిని నర్సంపేట పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ ఉత్తర్వుల అమలులో భాగంగా సంబంధిత పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. బదిలీ అయిన ఎస్సైలను ప్రస్తుత విధుల నుంచి తక్షణమే రిలీవ్ చేసి, వారికి కేటాయించిన కొత్త పోస్టింగ్ ప్రదేశాల్లో విధుల్లో చేరేలా చూడాలని సూచించారు. అలాగే రిలీవ్ అయిన తేదీ, కొత్త స్థానంలో విధుల్లో చేరిన తేదీ వివరాలను పోలీస్ కమిషనర్ కార్యాలయానికి తెలియజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఒకేసారి 15 మంది ఎస్సైల బదిలీలతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు పోలీస్‌స్టేషన్లు, ప్రత్యేక విభాగాల్లో అధికారుల స్థానచలనం జరిగింది. ఈ బదిలీల నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, పోలీస్ శాఖ పరిపాలనా విధుల్లో కొత్త అధికారులు బాధ్యతలు చేపట్టనున్నారు.

రిజిస్ట్రేషన్ల వెనుక అసలు కథేంటి?

వివాదాస్పద డాక్యుమెంట్లపై విచారణ ఏది? అధికారుల మౌనం ఎందుకు?
గతంలో రాజేష్‌పై మూడు రోజుల్లో చర్యలు..
ఇప్పుడు వెంకట్ లాల్ వ్యవహారంలో జాప్యమెందుకు?



వరంగల్ । నవంబర్ 9, 2026 । జై భీమ్ న్యూస్

వరంగల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో వివాదాస్పద రిజిస్ట్రేషన్లపై వస్తున్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా వెంకట్ లాల్ వ్యవహారంలో ఉన్నతాధికారుల స్పందనపై సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంపై వివరణ కోరేందుకు సబ్‌రిజిస్ట్రార్ వెంకట్ లాల్‌కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఆయన స్పందించకపోవడం గమనార్హం. గతంలో సబ్‌రిజిస్ట్రార్ రాజేష్‌పై ఆరోపణలు వచ్చినప్పుడు మూడు రోజుల్లోనే సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. మరి ఇప్పుడు వెంకట్ లాల్ వ్యవహారంలో ఎందుకు జాప్యం జరుగుతోంది? ఒకే ఇంటి నంబరుతో పలు రిజిస్ట్రేషన్లు జరిగాయన్న ఆరోపణలపై డాక్యుమెంట్లను పరిశీలించారా? సర్వే నంబర్లు, పాత రికార్డులు, అనుమతుల ప్రామాణికతను నిర్ధారించారా?జిల్లా రిజిస్ట్రార్ నుంచి డీఐజీ స్థాయి అధికారుల వరకు ఈ వ్యవహారంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? విచారణ నివేదిక ఎప్పుడు వెలువడుతుంది? ఆరోపణల్లో వాస్తవాలు తేలితే బాధ్యులపై చర్యలు ఎప్పుడు? ప్రజల ఆస్తుల భద్రతకు సంబంధించిన ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు మౌనం వీడి పారదర్శక విచారణ వివరాలను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

మురికివాడల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి సీపీఎం వినతి
పేదల అభివృద్ధే ధ్యేయం.. మౌలిక సదుపాయాలు కల్పిస్తాం: ఎమ్మెల్యే హామీ



హన్మకొండ, నవంబర్ 9 (జై భీమ్ న్యూస్) :

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మురికివాడలకు ప్రత్యేక నిధులు కేటాయించి, మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధి చేయాలని సీపీఎం హనుమకొండ దక్షిణ మండల కార్యదర్శి మంద సంపత్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కోరారు. ఈ మేరకు సోమవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద సంపత్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7, 10, 30, 31, 49, 50 డివిజన్లలో ఉన్న మహాత్మా జ్యోతి రావు పూలే నగర్, ఫేజ్-1, ఫేజ్-2, దీన్‌దయాళ్ నగర్, ఇందిరమ్మ కాలనీ, నాగేంద్రనగర్, ప్రగతినగర్, బంధం చెరువు, కారల్ మార్క్స్ కాలనీ, కోట చెరువు, పీఎఫ్ కార్యాలయం ప్రాంతం, భగత్‌సింగ్ నగర్ తదితర మురికివాడల్లో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే పేద కుటుంబాలకు కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీల్లో సరైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తామని ప్రభుత్వాలు ప్రకటించినప్పటికీ పలు మురికివాడల్లో ఇప్పటికీ మంచినీటి సమస్య కొనసాగుతోందన్నారు. విద్యుత్ సరఫరా, వీధిదీపాల నిర్వహణ సక్రమంగా లేక రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా గృహజ్యోతి, గృహలక్ష్మి వంటి పథకాలను అర్హులైన పేదలకు అందించాలని కోరారు. అదేవిధంగా నివాసం ఉంటున్న ప్రాంతాల్లో చెరువు శిఖం భూములకు సంబంధించిన నిబంధనల ప్రకారం జీవో కన్వర్షన్, రెగ్యులరైజేషన్ ప్రక్రియ చేపట్టి అర్హులకు పట్టాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాలు అందజేయడంతో పాటు కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి పేదల జీవన ప్రమాణాలను మెరుగుపర చాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను ఎప్పుడూ పేద ప్రజల పక్షాన నిలబడతానని, వారి అభ్యున్నతే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో సుమారు 42 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్నానని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పరిష్కారం కాని అనేక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశానని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని, నగర అభివృద్ధిలో భాగంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ సాధనకు కృషి చేశానని తెలిపారు. రహదారులను విస్తరించి వరంగల్ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. పేదలు నివసించే కాలనీల్లో రహదారులు, డ్రైనేజీలు, వీధిదీపాలు, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి పైరవీలు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం హనుమకొండ దక్షిణ మండల కమిటీ సభ్యులు ఇస్లావత్ రవీందర్, చెరుపెల్లి కుమారస్వామి, సప్పిడి మనోహర్, పకీడే రాణి, నకర కంటి సుకర్ణ, యజ్ఞం ప్రవంతి, దూడపాక రాజేందర్, ఎస్.కె. లతీఫ్, తుపాకుల సుధాకర్, రేణుకుంట్ల చందర్, దాసరి నరేష్, చిలుక జంపన్న, సతీష్, కోడెపాక సదానందం, కుమ్మరి రవీందర్, దాసరి సమ్మయ్య, నాగరాజు, కుమారస్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు నిరంతరం అందుబాటులో ఉండాలి
జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్





శంఖవరం, నవంబర్ 9(జై భీమ్ న్యూస్)


ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వైద్యాధికారులు, సిబ్బందిని ఆదేశించారు. వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధుల పట్ల పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. సోమవారం ప్రత్తిపాడు మండలం రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, మందుల నిల్వలు, పారిశుధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసి విధులకు సకాలంలో హాజరవుతున్నారా లేదా అని సమీక్షించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి ఆలస్యం లేకుండా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించాలని సూచించారు. అనంతరం ఔషధ నిల్వ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ సాధారణ, అత్యవసర మందుల లభ్యత, సరఫరా వివరాలు, మందుల గడువు తేదీలను తనిఖీ చేశారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మందులను రోగులకు తప్పనిసరిగా పంపిణీ చేయాలని, బయట మెడికల్ షాపుల్లో మందులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి రోగులకు కల్పించకూడదని ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణం, రోగుల వార్డులు, ప్రయోగశాల, మరుగుదొడ్లను పరిశీలించి పారిశుధ్య నిర్వహణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రయోగశాల పరీక్షలు, రోజువారీ రక్త పరీక్షల వివరాలను తెలుసుకున్నారు. గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న వైద్య సేవలు, పౌష్టికాహార పంపిణీ, చిన్నారులకు నిర్వహిస్తున్న రోగనిరోధక టీకాల కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఆరోగ్య పథకాలు, వైద్య సేవలు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. వైద్యులు, సిబ్బంది నిర్దేశిత సమయానికి విధులకు హాజరై రోగులకు నిరంతరం అందుబాటులో ఉండాలని, సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, వ్యాధుల లక్షణాలను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించాలని ఆదేశించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

అన్నవరం ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు

ప్రత్తిపాడు మండలంలోని రాచపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీకి ముందు శంఖవరం మండలం అన్నవరం గ్రామంలోని శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, పురోహితులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ పర్యటనలో రెవెన్యూ శాఖ సిబ్బంది, దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాకతీయ విశ్వవిద్యాలయంలో మంద వరలక్ష్మికి డాక్టరేట్

హన్మకొండ, నవంబర్ 9(జై భీమ్ న్యూస్)



కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్థికశాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని మంద వరలక్ష్మికి విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ఈ మేరకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్‌ను ప్రకటించారు. మంద వరలక్ష్మి మురికివాడల నివాసితుల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై అధ్యయనం అనే అంశంపై పరిశోధన నిర్వహించారు. ఆర్థికశాస్త్ర విభాగ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ డి. స్వరూప రాణి పర్యవేక్షణలో తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారు. హనుమకొండ జిల్లా దామెర మండలం ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన మంద వరలక్ష్మి డాక్టరేట్ సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు డాక్టర్ మంద వరలక్ష్మిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశం





వరంగల్, నవంబర్ 9(జై భీమ్ న్యూస్)

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, ప్రాధాన్యత క్రమంలో సత్వరమే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా, ప్రతి దరఖాస్తుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 56 దరఖాస్తులు అందినట్లు అధికారులు వెల్లడించారు. వీటిలో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 22 దరఖాస్తులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు 8, డీఆర్డీఏకు 4, గృహ నిర్మాణ శాఖకు 3, ఎంజీఎంకు 3 దరఖాస్తులు అందాయి. అదేవిధంగా ఇతర వివిధ శాఖలకు సంబంధించి మరో 16 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని, వారి అర్జీలను అధికారులు బాధ్యతగా స్వీకరించి పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, ప్రతి అర్జీపై తీసుకున్న చర్యలను సమీక్షించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ వసంతతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

కామారెడ్డి, నవంబర్ 9 (జై భీమ్ న్యూస్) :

ఎదురుగా వస్తున్నల కారును తప్పించబోయిన ఆర్టీసీ బస్సు పక్కనున్న పొలాల్లోకి దూసుకుపోయింది, కామారెడ్డి జిల్లా గాంధారి శివారులో ఘటన జరిగింది. కారును తప్పించబోయి ఆర్టీసీ బస్సు అదుపుతప్పింది. రోడ్డు పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది. ఘటనలో బస్సు డ్రైవర్‌తో పాటు పలువురు ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలు అయ్యాయి. డ్రైవర్ బ్రేకులు వేయడంతో పెను ప్రమాదం తృటిలో తప్పింది.

దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ చెస్ పోటీలకు కాకతీయ మహిళల జట్టు



హన్మకొండ, నవంబర్ 9(జై భీమ్ న్యూస్)

కాకతీయ విశ్వవిద్యాలయం మహిళల చెస్ జట్టు 2026--2027 విద్యా సంవత్సరానికి సంబంధించి దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ చెస్ టోర్నమెంట్‌లో పాల్గొననుంది. హైదరాబాద్‌లోని వోక్సెన్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నవంబర్ 9 నుంచి 12వ తేదీ వరకు ఈ పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో కాకతీయ విశ్వవిద్యాలయం తరఫున చిలకబత్తిని నవ్య (టీజీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీ మహిళా కళాశాల, కొత్తగూడెం), మధురి కర్రి (ఎంజేపీ డిగ్రీ కళాశాల, ఖమ్మం), బచలి నవ్య (కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్), కోరం పూజిత (టీజీటీడబ్ల్యూఆర్‌డీసీ బాలికల కళాశాల, కొత్తగూడెం), పూజశ్రీ పుప్పాల (టీజీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీ మహిళా కళాశాల, కొత్తగూడెం), కుర్సం సాహిత్య (సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల, కొత్తగూడెం) ప్రాతినిధ్యం వహించనున్నారు. జట్టుకు టీజీటీడబ్ల్యూఆర్‌డీసీ, ఖమ్మం ఫిజికల్ డైరెక్టర్ బి. రమ్య కోచ్‌తో పాటు మేనేజర్‌గా వ్యవహరించనున్నారు. ఈ వివరాలను కాకతీయ విశ్వవిద్యాలయ క్రీడా మండలి కార్యదర్శి డాక్టర్ టి. శాస్త్రి ఒక ప్రకటనలో వెల్లడించారు. అంతర్ విశ్వవిద్యాలయ పోటీల్లో కాకతీయ మహిళల జట్టు ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

గచ్చిబౌలిలో భారీ చోరీ కేసును ఛేదించిన పోలీసులు

గచ్చిబౌలి, నవంబర్ 9(జై భీమ్ న్యూస్) :

రాత్రి వేళ ఇంట్లోకి చొరబడి భారీ చోరీకి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. కొండాపూర్ శిల్పా వ్యాలీలోని సారా ప్రైడ్ అపార్ట్‌మెంట్‌లో ఈ నెల 2వ తేదీన చోరీ జరిగింది.ఫ్లాట్ నంబర్ 502లో ఎవరూ లేని సమయంలో టెర్రస్‌పై నుంచి తాడు సహాయంతో బాల్కనీలోకి దిగిన నిందితుడు.. స్టైడింగ్ డోర్, అల్మారాను ధ్వంసం చేసి సుమారు 35 తులాల బంగారు ఆభరణాలు, 2 కిలోల వెండి వస్తువులను దొంగిలించాడు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన గచ్చిబౌలి క్రైమ్ టీమ్.. నాలుగు రోజుల్లోనే నిందితుడిని గుర్తించి, గచ్చిబౌలి ఎక్స్‌రోడ్స్ వద్ద అదుపులో కి తీసుకున్నారు .నిందితుడిని బోరబండకు చెందిన 28 ఏళ్ల లిమ్మిక అనంత్ కుమార్‌గా గుర్తించారు. అతని వద్ద నుంచి చోరీకి గురైన బంగారు, వెండి ఆభరణాలతో పాటు హోండా యాక్టివా స్కూటర్, మొబైల్ ఫోన్, రెండు సిమ్ కార్డులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఆజీటజీ ఃవబి యాప్ ద్వారా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు అలవాటు పడిన నిందితుడు.. ఆర్థిక అవసరాల కోసం ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసుల విచారణలో తెలింది.నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచారు. కేసులో తదుపరి దర్యాప్తు చేస్తున్నారు .

ప్రజావాణి అర్జీల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలి

పెండింగ్‌లో అర్జీలు ఉండొద్దు.. అధికారులకు అదనపు కలెక్టర్ ఎన్. రవి ఆదేశం

జిల్లావ్యాప్తంగా ప్రజావాణికి 84 అర్జీలు స్వీకరణ

హన్మకొండ, నవంబర్ 9(జై భీమ్ న్యూస్)

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి ఆదేశించారు. ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌తో పాటు హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ ఎన్. రవి ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. జిల్లావ్యాప్తంగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 84 అర్జీలు అందాయి. ఇందులో జిల్లా కలెక్టరేట్‌లో 39 అర్జీలు, ఆర్డీవో కార్యాలయాల్లో 6 అర్జీలు, ఎంపీడీవో కార్యాలయాల్లో 39 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎంతో ఆశతో ప్రజావాణికి వస్తారని, వారి అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కారం చూపాలని సూచించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, డీఆర్‌డీఓ మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మునుపెన్నడూ లేని విధంగా ప్రశాంతంగా దీపావళి వేడుకలు

ప్రమాదాలకు తావులేకుండా పండుగ నిర్వహణ!

ప్రభుత్వ అప్రమత్తత.. అధికారుల పర్యవేక్షణతో తప్పిన ప్రమాదాలు

సామాజిక శాస్త్రవేత్త డాక్టర్ మేడపాటి ఇమ్మానుయేల్

రాజమహేంద్రవరం, నవంబర్ 9(జై భీమ్ న్యూస్)

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఈ ఏడాది దీపావళి వేడుకలు మునుపెన్నడూ లేని విధంగా ప్రశాంత వాతావరణంలో జరిగాయని సామాజిక శాస్త్రవేత్త డాక్టర్ మేడపాటి ఇమ్మానుయేల్ వెల్లడించారు. ప్రభుత్వ అప్రమత్తత, పోలీస్, అగ్నిమాపక, రెవెన్యూ శాఖల అధికారుల పర్యవేక్షణ కారణంగా పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదాలు, ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకుండా పండుగ ప్రశాంతంగా ముగిసిందని పేర్కొన్నారు. సాధారణంగా దీపావళి పండుగ సమయంలో బాణసంచా తయారీ, నిల్వ, విక్రయాలు, కాల్చే సందర్భాల్లో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన తెలిపారు. ఇటీవల వేట్లపాలెంలో జరిగిన బాణసంచా ప్రమాదంలో 28 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన ప్రతి ఒక్కరికీ ఒక హెచ్చరికగా నిలిచిందన్నారు. ఆ విషాద ఘటనను దృష్టిలో ఉంచుకుని ప్రజలు, అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఏర్పడిందని చెప్పారు. ఈసారి జిల్లాలోని పలు బాణసంచా తయారీ కేంద్రాలకు అనుమతులు మంజూరు చేయకపోవడం, విక్రయ కేంద్రాల అనుమతుల విషయంలోనూ అధికారులు నిబంధనలను కఠినంగా అమలు చేయడం ప్రమాదాల నివారణకు దోహదపడిందని అభిప్రాయపడ్డారు. అయితే కొందరు తమ ఇళ్లలో నిల్వ ఉంచిన దీపావళి సామగ్రిని రహస్యంగా విక్రయించిన సందర్భాలు కూడా ఉన్నాయని, ఇటువంటి చర్యలపై నిఘా అవసరమని సూచించారు. మరోవైపు ఎన్నికల కౌంటింగ్ పూర్తవడంతో గెలుపొందిన అభ్యర్థుల అనుచరులు ర్యాలీలు, జయజయధ్వానాలతో శనివారం అర్ధరాత్రి వరకు వీధుల్లో సందడి చేసినప్పటికీ, ఎలాంటి పెద్ద అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకపోవడం గమనార్హమన్నారు. జిల్లాల్లో తుపాను ప్రభావం ఉన్నప్పటికీ ప్రజలు దీపావళిని ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడం విశేషమని పేర్కొన్నారు. గత సంవత్సరాల్లో దీపావళి సందర్భంగా తరచూ అగ్ని ప్రమాదాలు, ప్రాణనష్టం సంభవించేవని గుర్తుచేశారు. ఈసారి అధికారుల పర్యవేక్షణ, భద్రతా చర్యలు, అనుమతుల విషయంలో తీసుకున్న జాగ్రత్తలు ప్రమాదాల అవకాశాలను తగ్గించాయని విశ్లేషించారు. దీపావళి సమయంలోనే కాకుండా వివాహ వేడుకలు, జాతరలు, ఊరేగింపులు, ఇతర బహిరంగ కార్యక్రమాల సమయంలోనూ ఇదే తరహా అప్రమత్తత, పర్యవేక్షణ అవసరమని డాక్టర్ మేడపాటి ఇమ్మానుయేల్ సూచించారు. అనుమతులు లేకుండా బాణసంచా తయారీ, నిల్వ, విక్రయాలు జరగకుండా అధికారులు నిరంతరం నిఘా కొనసాగించాలని పేర్కొన్నారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తే ప్రమాదాలను గణనీయంగా నివారించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.





కార్తీక మాసానికి భద్రకాళీ క్షేత్రంలో ప్రత్యేక శివారాధనలు

నిత్యం రుద్రాభిషేకాలు, దీపోత్సవాలు.. నాలుగు సోమవారాల్లో విశేష పూజలు

కార్తీక పౌర్ణమి సందర్భంగా వైభవంగా జ్వాలాతోరణం..

కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న ఐపీఎస్ అధికారి శ్రీధర్

వరంగల్, నవంబర్ 9(జై భీమ్ న్యూస్)

చారిత్రక ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలోని భద్రమ్మ గుట్టపై వెలసిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శ్రీ భద్రకాళీ సమేత భద్రేశ్వరస్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. నవంబర్ 10వ తేదీ మంగళవారం నుంచి ప్రారంభం కానున్న కార్తీక మాసం సందర్భంగా భద్రేశ్వరస్వామివారికి ప్రతిరోజూ ప్రత్యేక జపాలు, హోమాలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. ప్రతిరోజూ ఉదయం శివాలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, బిల్వార్చన, రుద్రహోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సాయంత్రం దీపోత్సవం, శివసహస్రనామార్చన జరపనున్నారు. భక్తుల్లో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించేలా ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు స్థానిక కళాకారుల సహకారంతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కార్తీక మాసంలోని నాలుగు సోమవారాలను పురస్కరించుకొని వరుసగా లక్షపుష్పార్చన, లక్షబిల్వార్చన, యజ్ఞభస్మార్చన, అన్నాభిషేకం వంటి విశేష పూజలను నిర్వహించనున్నారు. అదేవిధంగా నవంబర్ 24వ తేదీ మంగళవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా సాయంత్రం అత్యంత వైభవంగా జ్వాలాతోరణం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వరంగల్ మహానగరానికి ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైన చరిత్ర ఉందని, తమిళనాడులో పంచభూత లింగాలు, ఆంధ్రప్రదేశ్‌లో పంచారామ క్షేత్రాలు వేర్వేరు ప్రాంతాల్లో ఉండగా, తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ మహానగరంలో ఐదు పంచభూత శైవక్షేత్రాలు ఒకే ప్రాంతంలో ఉండటం ప్రత్యేకతగా భక్తులు పేర్కొంటారు. వరంగల్ కోటలోని శంభునిపేట స్వయంభూ లింగేశ్వరస్వామి ఆలయం పృథ్వీ లింగ క్షేత్రంగా, మట్టెవాడలోని భోగేశ్వరస్వామి ఆలయం జలలింగ క్షేత్రంగా, భద్రకాళీ క్షేత్రంలోని భద్రేశ్వరస్వామి ఆలయం తేజోలింగం (అగ్ని లింగం)గా, హనుమకొండలోని సిద్ధేశ్వరస్వామి ఆలయం వాయు లింగ క్షేత్రంగా, కాశీపేట సోపానగిరి (మెట్టుగుట్ట)పై వెలసిన శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం ఆకాశ లింగ క్షేత్రంగా ప్రసిద్ధి చెందాయి. ఈ ఐదు శైవక్షేత్రాలు వరంగల్ ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకలుగా నిలుస్తుండగా, కార్తీక మాసంలో ఈ క్షేత్రాలను దర్శించుకొని శివారాధన చేయడాన్ని భక్తులు అదృష్టంగా భావిస్తారు. ఇదిలా ఉండగా, సోమవారం మణిపూర్ రాష్ట్రంలోని నోని జిల్లా క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి శ్రీధర్ కుటుంబ సమేతంగా శ్రీ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం దేవస్థానం తరఫున ఆయనకు మహదాశీర్వచనం అందజేసి, అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించడంతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ వివరాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి రామల సునీత వెల్లడించారు.



తుఫాను బాధిత కుటుంబాలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ

30,604 రైస్ కార్డుదారులకు రూ.7.66 కోట్ల విలువైన సరుకులు

పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు





కాకినాడ, నవంబర్ 9(జై భీమ్ న్యూస్)

ఆర్నబ్, మురసు తుఫాన్ల ప్రభావంతో ఆర్థికంగా నష్టపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఉచిత నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తోందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు. తుఫాను ప్రభావిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. సోమవారం కాకినాడలోని ఏటిమోగ ప్రాంతంలో షాప్ నంబర్ 54 వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తన చేతుల మీదుగా తుఫాను సహాయ నిత్యావసర సరుకులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాకినాడ అర్బన్ పరిధిలో మొత్తం 79,935 రైస్ కార్డులు ఉండగా, తుఫాను సహాయంగా 30,604 కార్డుదారులకు ఉచిత నిత్యావసర సరుకులు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 21,925 మత్స్యకార కుటుంబాలు, నీట మునిగిన ప్రాంతాలకు చెందిన 8,679 ఇతర కుటుంబాలు ఉన్నాయని వివరించారు. మత్స్యకార కుటుంబాలకు 50 కిలోల బియ్యం, ఒక కిలో కందిపప్పు, ఒక కిలో పంచదార, ఒక లీటరు వంటనూనె, ఒక కిలో ఉల్లిపాయలు, ఒక కిలో బంగాళాదుంపలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా నీట మునిగిన ప్రాంతాల్లోని ఇతర కుటుంబాలకు 25 కిలోల బియ్యంతో పాటు కిలో కందిపప్పు, కిలో పంచదార, లీటరు వంటనూనె, కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళాదుంపలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కాకినాడ అర్బన్ మండల పరిధిలోని 30,604 మంది కార్డుదారులకు మొత్తం రూ.7,66,84,184 విలువైన నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. తుఫాను కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి టి. లక్ష్మీ ప్రసన్న దేవి, శ్రీనివాస్, స్థానిక డివిజన్ నాయకులు అరదాడి శివ, అంగాడి దుర్గారావు, సేరు శ్రీను, కామాడి సుబ్బారావు, పినపోతు రాము, పినపోతు జీవారత్నం, ఓలేటి పాండు, పట్టా ధనలక్ష్మి, పాలెపు రాజు, ఆదం సతీష్, బలసాడి శ్రీను, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

19 మంది అధికారులు.. ఒక్క ఫిర్యాదు కూడా లేదు! హాసన్‌పర్తి ప్రజావాణిలో అర్జీలకు కరువు!



హాసన్‌పర్తి, నవంబర్ 9 (జై భీమ్ న్యూస్)

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి హాసన్‌పర్తి మండల స్థాయిలో 19 మంది అధికారులు హాజరయ్యారు. అయితే ప్రజల నుంచి ఒక్క ఫిర్యాదు కూడా అందకపోవడంతో ఈసారి ప్రజావాణిలో అర్జీల సంఖ్య సున్నాగా నమోదైంది. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందేందుకు ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా సోమవారం హాసన్‌పర్తి మండలంలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ శాఖలకు చెందిన 19 మంది మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నారు. అయినప్పటికీ ఒక్కరు కూడా అర్జీ సమర్పించకపోవడంతో దరఖాస్తుల సంఖ్య నిల్‌గా నమోదైంది. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి అధికారులు సమయం కేటాయించడం, ప్రజలు కూడా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవడం అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఈజిప్టులో ఘోర రైలు ప్రమాదం..

ఈజిప్టులోని గిజా నగరం సమీపంలో ఘోర రైలు ప్రమాదం చోటు చేసుకుంది. గిజా ప్రావిన్స్‌లో రెండు ప్యాసింజర్ రైళ్లు ఢీకొన్నాయి. అల్ అయ్యత్ జిల్లా నుంచి ఫయూమ్ వెళ్తున్న ఓ ప్యాసింజర్ రైలు.. కైరో నుంచి అస్వాన్ వెళ్తున్న మరో రైలును వెనక వైపు నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు. మరో 100 మందికిపైగా గాయాలయ్యాయి. ప్రమాద ధాటికి అనేక బోగీలు పట్టాలు తప్పి కాలువలోకి జారిపడ్డాయని దేశ రైల్వే అథారిటీ తెలిపింది. అత్యవసర బృందాలు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్యాలయం తెలిపింది. ప్రమాద ఘటనపై త్వరితగతిన దర్యాప్తు జరపాలని ఆ దేశ అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ అధికారులను ఆదేశించారు. కాగా, ఇదే జిల్లాలో గతేడాది రెండు గూడ్స్ రైళ్లు ఢీకొన్న ఘటనలో లోకోపైలట్, ఆయన అసిస్టెంట్‌కు గాయాలయ్యాయి. మరోవైపు ఈ ఘోర రైలు ప్రమాదంపై రవాణా శాఖ మంత్రి రాజీనామా చేయాలని ఆదివారం ఈజిప్ట్‌లో డిమాండ్లు వెల్లువెత్తాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక
సమస్యలపై సమరంగా
POWER OF PEOPLE
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

కొడంగల్ అభివృద్ధికి రూ.9,053 కోట్ల పనులు!

13 కీలక ప్రాజెక్టులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన
రహదారులు, సాగునీటి రంగాలకు భారీగా నిధులు
10 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు రూ.118.80 కోట్లు
వ్యవసాయ కళాశాల నిర్మాణానికి రూ.123 కోట్లు
పారిశ్రామిక, పర్యాటక, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం



కొడంగల్, నవంబర్ 9(జై భీమ్ న్యూస్):

కొడంగల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తన పర్యటన మూడో రోజున రూ.9,053.48 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 13 కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రహదారులు, సాగునీరు, విద్య, వ్యవసాయం, రవాణా, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక, పర్యాటక రంగాలకు ప్రాధాన్యమిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. కొత్వాల్‌గూడ నుంచి నాచారం వరకు రూ.5,060 కోట్లతో రేడియల్ రోడ్డు–2 నిర్మాణం, ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద రూ.1,410 కోట్లతో 223 కొత్త బీటీ రహదారులు, అసంపూర్తి రహదారుల పనులు చేపట్టనున్నారు. రూ.2,100 కోట్లతో మక్తల్--నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకం (ఎంఎన్‌కేఎల్‌ఐఎస్) రెండో దశ పనులను ప్రారంభించనున్నారు. విద్యారంగంలో రూ.118.80 కోట్లతో 10 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, రూ.123 కోట్లతో కొడంగల్‌లో వ్యవసాయ కళాశాల నిర్మించనున్నారు. రూ.41.83 కోట్లతో కొడంగల్, కోస్గి, మద్దూరులో ఆధునిక బస్టాండ్లు, రూ.20 కోట్లతో మద్దూరులో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్ఏసీ) నైపుణ్యాభివృద్ధి కేంద్రం, మరో రూ.20 కోట్లతో సమీకృత డివిజనల్ కార్యాలయ సముదాయం ఏర్పాటు చేయనున్నారు. రూ.59.30 కోట్లతో రహదారుల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. తిమ్మారెడ్డిపల్లిలో రూ.4.45 కోట్లతో గురులోక మసంద్ ప్రభు మందిరం, కొడంగల్‌లో రూ.5.10 కోట్లతో నిరంజన్ మఠం అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. హకీంపేట పారిశ్రామిక కారిడార్‌లో రూ.10 కోట్లతో పర్యాటక హోటల్, రూ.81 కోట్లతో ఎకోపామ్ పామాయిల్ కర్మాగారం నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా నియోజకవర్గంలో మౌలిక వసతుల విస్తరణతో పాటు విద్య, ఉపాధి, వ్యవసాయ రంగాల్లో అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

17 ఏళ్ల నిరీక్షణకు తెర.. కూకట్‌పల్లి ఫ్లాట్లపై సుప్రీం కీలక ఆదేశాలు

కూకట్‌పల్లి ఫ్లాట్లపై 17 ఏళ్లుగా కొనసాగుతున్న వివాదం
101 మందికి నవంబర్ 23లోగా రిజిస్ట్రేషన్ చేయాలని సుప్రీం ఆదేశం
కొనుగోలుదారులకు అత్యున్నత న్యాయస్థానంలో భారీ ఊరట
14 శాతం వడ్డీ వసూలుపై హైకోర్టుదే తుది నిర్ణయమని స్పష్టీకరణ
కేసు తేలే వరకు ఆస్తులు అమ్మరాదని ఇరువర్గాలకు ఆంక్షలు



కూకట్‌పల్లి, జై భీమ్ న్యూస్

కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (ఖూనదీ) ఫేజ్–15లో ఇళ్ల కోసం గత 17 ఏళ్లుగా నిరీక్షిస్తున్న కొనుగోలుదారులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. వివాదంలో ఉన్న 101 ఫ్లాట్లను ఈ నెల 23వ తేదీలోగా కొనుగోలుదారుల పేరిట రిజిస్ట్రేషన్ చేయాలని తెలంగాణ హౌసింగ్ బోర్డును సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ కేవీ విశ్వనాథన్, జస్టిస్ అరుణ్ పల్లిలతో కూడిన ధర్మాసనం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. వాయిదాల చెల్లింపుల్లో జాప్యం జరిగిన వారి నుంచి 14 శాతం వడ్డీ వసూలు చేయాలా? వద్దా? అనే అంశాన్ని హైకోర్టు తేల్చే వరకు వేచి చూడాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే, వడ్డీ వివాదం తేలే వరకు కొనుగోలుదారులను ఇబ్బంది పెట్టకూడదని పేర్కొంటూ, తక్షణమే రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. హైకోర్టులో కేసు పరిష్కారమయ్యే వరకు ఈ ఇళ్లను ఇతరులకు విక్రయించడం లేదా బదిలీ చేయడం వంటి చర్యలు చేపట్టరాదని అటు హౌసింగ్ బోర్డుకు, ఇటు కొనుగోలుదారులకు న్యాయస్థానం ఆంక్షలు విధించింది. 2009లో హౌసింగ్ బోర్డు 'సంపూర్ణం' పథకం కింద కేపీహెచ్‌బీలో ఇళ్లను కేటాయించింది. తొలుత ఫ్లాట్ ధరను రూ.30.80 లక్షలుగా నిర్ణయించి, ఆ తర్వాత దానిని రూ.47.85 లక్షలకు పెంచడంతో వివాదం మొదలైంది. నిర్మాణంలో జాప్యం, అదనపు ధరల వసూలుపై కొనుగోలుదారులు వినియోగదారుల ఫోరం నుంచి జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (ఎన్‌సీడీఆర్‌సీ) వరకు న్యాయపోరాటం చేశారు. బోర్డు వైపు నుంచే జాప్యం జరిగిందని నిర్ధారించిన ఎన్‌సీడీఆర్‌సీ, కొనుగోలుదారుల నుంచి 14 శాతం వడ్డీ వసూలు చేయడం సమర్థనీయం కాదని గతంలో తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాలు చేస్తూ హౌసింగ్ బోర్డు తొలుత హైకోర్టును, ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా.. తమ వైపు నుంచి జరిగిన ఆలస్యానికి 6 శాతం వడ్డీ చెల్లిస్తామని, అయితే కొనుగోలుదారుల నుంచి మాత్రం 14 శాతం వడ్డీ వసూలుకు అనుమతించాలని బోర్డు కోరింది. బోర్డు వాదనను తోసిపుచ్చిన ధర్మాసనం, బాధితుల 17 ఏళ్ల నిరీక్షణకు ముగింపు పలుకుతూ రిజిస్ట్రేషన్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది.

దీపావళి బాణసంచా విక్రయాల్లో రుద్ర ఎ టు జెడ్ ఫైర్ వర్క్స్ జోరు..

తక్కువ ధరలతో కొనుగోలుదారుల హర్షం!



హన్మకొండ, నవంబర్ 9(జై భీమ్ న్యూస్)

దీపావళి పండుగను పురస్కరించుకుని హనుమకొండలోని హయగ్రీవాచారి గ్రౌండ్ జనసంద్రమైంది. దీపావళి వేడుకలకు అవసరమైన బాణసంచా, టపాసులు, బాంబులు కొనుగోలు చేసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో గ్రౌండ్ పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. చిన్నారుల నుంచి పెద్దల వరకు కుటుంబ సభ్యులతో కలిసి బాణసంచా కొనుగోలు చేసేందుకు రావడంతో ఎక్కడ చూసినా కోలాహలం నెలకొంది. ఈ క్రమంలో హయగ్రీవాచారి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన రుద్ర ఎ టు జెడ్ ఫైర్ వర్క్స్ బాణసంచా విక్రయ కేంద్రానికి కొనుగోలుదారుల నుంచి విశేష స్పందన లభించింది. ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిర్వాహకులు బాణసంచాను అత్యంత తక్కువ ధరలకు విక్రయించడంతో కొనుగోలుదారులు ఆనందం వ్యక్తం చేశారు. సాధారణ ధరలతో పోలిస్తే తక్కువ ధరకే వివిధ రకాల బాంబులు, టపాసులు లభించడంతో ప్రజలు ఉత్సాహంగా కొనుగోళ్లు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కొనుగోలుదారులు మాట్లాడుతూ.. దీపావళి పండుగను ప్రతి కుటుంబం ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటుందని, అయితే పెరుగుతున్న ధరల కారణంగా బాణసంచా కొనుగోలు చేయడం మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారుతోందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రుద్ర ఎ టు జెడ్ ఫైర్ వర్క్స్ నిర్వాహకులు చాలా తక్కువ ధరలకు బాణసంచాను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. అన్ని రకాల బాణసంచా అందుబాటు ధరల్లో లభించడంతో తమకు నచ్చిన టపాసులను సంతోషంగా కొనుగోలు చేస్తున్నామని, కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకలను ఆనందంగా జరుపుకునేందుకు అవకాశం కలిగిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రుద్ర ఎ టు జెడ్ ఫైర్ వర్క్స్ నిర్వాహకులు వర్కుటి కిరణ్, ఆశ్రఫ్, అక్షయ్ కుమార్, రామకృష్ణ, అయూబ్ మాట్లాడుతూ.. దీపావళి పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని, వెలుగులను నింపే వేడుకని, ప్రతి ఒక్కరూ తమ స్థాయికి తగ్గట్టుగా సంతోషంగా పండుగ జరుపుకోవాలన్నదే తమ ఆకాంక్ష అని తెలిపారు. మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా బాణసంచాను అతి తక్కువ ధరలకు విక్రయించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. వ్యాపారంలో లాభాపేక్షతో పాటు వినియోగదారుల సంతృప్తికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలకు నాణ్యమైన బాణసంచాను అందుబాటు ధరల్లో అందించడమే తమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కొనుగోలుదారులు తమ విక్రయ కేంద్రానికి వచ్చి వివిధ రకాల బాణసంచాను పరిశీలించి, తమకు నచ్చిన వాటిని కొనుగోలు చేయడం ఆనందంగా ఉందని, ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ, స్పందన తమకు మరింత ఉత్సాహాన్ని అందిస్తున్నాయని తెలిపారు. అదే విధంగా దీపావళి పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని, బాణసంచా కాల్చే సమయంలో తగిన భద్రతా జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. చిన్నారులు పెద్దల పర్యవేక్షణలోనే టపాసులు కాల్చాలని, బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే భద్రతా నియమాలకు అనుగుణంగా బాణసంచా వినియోగించాలని, నీరు, ఇసుక వంటి అత్యవసర భద్రతా ఏర్పాట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. మొత్తంగా దీపావళి సందర్భంగా హయగ్రీవాచారి గ్రౌండ్‌లో రుద్ర ఎ టు జెడ్ ఫైర్ వర్క్స్ విక్రయ కేంద్రం కొనుగోలుదారులతో కిటకిటలాడగా, తక్కువ ధరలకు బాణసంచా అందుబాటులోకి తీసుకురావడం మధ్యతరగతి కుటుంబాల్లో ఆనందాన్ని నింపింది. తక్కువ ధరలు, కొనుగోలుదారుల ఆదరణతో రుద్ర ఎ టు జెడ్ ఫైర్ వర్క్స్ దీపావళి బాణసంచా విక్రయాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

బొత్సకు చెక్?



విజయనగరం, నవంబర్ 9(జై భీమ్ న్యూస్):

విజయనగరం జిల్లా రాజకీయాల్లో తిరుగు లేని చక్రం తిప్పిన వైసీపీ లీడర్, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఆధిపత్యానికి చెక్ పడినట్టేనా? అని స్థానిక రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తుంది. ముఖ్యంగా జడ్పీటీసీ ఎన్నికల పోరులో బొత్స ఫ్యామిలీకి తగిన ఎదురు దెబ్బ వల్ల ఈ విశ్లేషణలు మొదలయ్యాయి. బొత్స వర్గీయులకు ఈ ఎన్నికల ఫలితాలు మింగుడుపడని చేదు అనుభవాన్ని మిగిల్చాయి. అందులోనూ విజయనగరం కోటలో కూటమి జెండా రెపరెపలాడటం బొత్స పొలిటికల్ పవర్ పతనానికి నాంది అని విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ జడ్పీ ఎన్నికల్లో తన పట్టు నిలుపుకునేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బొత్స .. తన ఫ్యామిలీ నుంచే ఏకంగా నలుగురిని బరిలోకి దించడం జరిగింది. కానీ ఆ వ్యూహం విభిన్న రకాలుగా బెడిసికొట్టింది. ముఖ్యంగా పూసపాటిరేగ నుంచి తమ్ముడి కుమారుడి చైతన్య నామినేషన్ తిరస్కరణకు గురైంది. అలాగే బొండపల్లిలో కుమార్తె బొత్స అనూష ఘోర పరాజయం పాలయ్యారు. జడ్పీ చైర్‌పర్సన్‌గా చూడాలనుకున్న బొత్స అనూష.. టీడీపీ అభ్యర్థి చేతిలో సుమారు 5 వేల ఓట్ల తేడాతో ఓడిపోవడం బొత్సకు కోలుకోలేని దెబ్బ పడింది. అయితే కేవలం గరివిడి నుంచి కోడలు పూజిత, గుర్ల నుంచి సోదరి మాత్రమే స్వల్ప మెజార్టీలతో గట్టెక్కారు.జిల్లా రాజకీయాల్లో బొత్సకు ఈ స్థాయిలో దెబ్బ తగలడంలో ఆయన మేనల్లుడి మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పాత్ర కీలకంగా మారిందని స్థానిక అధికార, ప్రతిపక్ష పార్టీల వర్గీయుల్లో చర్చ సాగుతుంది. సరిగ్గా ఏపీ స్థానిక ఎన్నికలకు ముందే తెలుగుదేశంలో చిన్న శ్రీను.. తన కుమార్తె సిరి సహస్రను తెర్లాం జడ్పీటీసీగా బరిలో దింపి ఘన విజయం సాధించారు. సిరి సహస్రను దెబ్బకొట్టడానికి ప్రత్యర్థులు నానా ప్రయత్నాలు చేశారు. కానీ అవేమి ఫలించ లేదని భారీగా పడిన ఓట్లే నిదర్శనంగా మారాయి. అంతేకాదు అధినేత చంద్రబాబు హామీ మేరకు సిరి సహస్రకు జడ్పీ పీఠం దక్కే అవకాశం ఉందనే టాక్ నడుస్తుంది. ఇది బొత్సకు రాజకీయంగా మరో పెద్ద దెబ్బ అని చెప్పవచ్చు.ఇక జిల్లాలో 27 జడ్పీటీసీ స్థానాల్లో 22 చోట్ల కూటమి జైత్రయాత్ర సాగింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం 5 స్థానాలకే పరిమితం అయింది. ఈ స్థానాల్లో గెలిచిన వారంతా స్వల్ప మెజార్టీతోనే గెలిచారు. దీంతో జిల్లాలో బొత్స ఆధిపత్యానికి చెక్ పడిందనడానికి ఇదే నిదర్శనమని అందరూ అనుకుంటున్నారు. అయితే సాధారణంగా అధికార పార్టీ ఎవరైతే ఉంటుందో.. ఆ పార్టీదే స్థానిక ఎన్నికల్లోనూ పై చేయి ఉంటుందని, కాబట్టి ఇదేం బొత్స రాజకీయ ప్రస్థానానికి పెద్ద దెబ్బ కాదని కొందరు అంటున్నారు. కాకపోతే అధికారి పార్టీ స్థానిక నేతలకు గట్టి పోటీ ఇచ్చేందుకు బొత్స సత్యనారాయణ ప్రయత్నించారని చాలామంది భావిస్తున్నారు.

జగన్, కేటీఆర్, విజయ్...

ఆదానీ రాయబారమా...బేరమా...



చెన్నై, నవంబర్ 9(జై భీమ్ న్యూస్):

సౌత్ రాజకీయ వర్గాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారిన కీలక అంశం వైసిపి అధినేత జగన్ అలాగే ప్రముఖ పారిశ్రామికవేత్త కేంద్ర ప్రభుత్వంతో అత్యంత దగ్గర సంబంధాలు నడుపుతున్న గౌతం అదాని.. వీరిద్దరూ చెన్నైలో భేటీ కావడం. సుమారు గంటన్నర పాటు పరస్పరం ఒక హోటల్లో ఏకాంతంగా కలుసుకుని చర్చించారు అన్నది ఇప్పుడు రాజకీయంగా కీలక అంశంగా మారింది. వచ్చే ఎన్నికల నాటికి అధికారంలోకి వస్తామని, రావాలని భావిస్తున్న వైసిపి ప్రస్తుతం రాష్ట్రంలో ఒంటరి ప్రయాణం సాగిస్తోంది. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్ర పార్టీలతో పొత్తు పెట్టుకుని వడి వడిగా ముందుకు సాగుతోంది. ఇటువంటి సమయంలో బిజెపికి అత్యంత సన్నిహితుడిగా ముఖ్యంగా బీజేపీ అగ్ర నేతలకు అత్యంత మిత్రుడుగా ఉన్న ఆదానితో జగన్ రెడ్డి భేటీ కావడం అనేది సహజంగానే రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపింది. అయితే, నిజంగానే వీరు మధ్య రాజకీయంగా చర్చ నడిచిందా లేదా అనేది ప్రస్తుతం ఇది ఊహలకి మాత్రమే పరిమితమైంది. దీనిపై అధికారికంగా ఎలాంటి సమాచారం లేదు. అయితే ఒకటి మాత్రం వాస్తవం జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఆదాని పోర్టులు కావచ్చు, ఇతర రూపాల్లో కావచ్చు విద్యుత్తు ఒప్పందాల్లో కావచ్చు ఆయనకు జగన్ సహకరించారు అన్నది వాస్తవం. అలాగే అదానికి ..ముకేశ్ అంబానీ కి మిత్రుడైన పరిమళనత్వానికి రాజ్యసభ సీటు కూడా ఇచ్చారు. సో ఇవన్నీ జాతీయ స్థాయిలో వ్యాపార వర్గాలకు జగన్‌కు మధ్య బంధాన్ని బలోపేతం అయితే చేసింది. అలాగే విశాఖపట్నంలో డేటా సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు కూడా అదానికి అప్పట్లోనే.. జగన్ పచ్చ జెండా ఊపడం ఇటీవల వార్తల్లోనూ కనిపించింది. ఇక సోలార్ విద్యుత్ ఒప్పందాలు, స్మార్ట్ మీటర్ల ఒప్పందాలు వంటివి కూడా జగన్ హయాంలోనే జరిగాయి. అంటే ఒక రకంగా అదానికి జగన్కు మధ్య వ్యాపార పరమైన సంబంధాలు బాగానే ఉన్నాయి. ఇప్పుడు అవి పొలిటికల్ గా మారుతున్నాయా నిజంగానే పొలిటికల్గా అలానే జగన్‌కు ఏమన్నా హెల్ప్ చేయాలని భావిస్తున్నారా అంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యం కాకపోవచ్చు అనేది విశ్లేషకుల అంచనా. ఎందుకంటే ప్రస్తుతం కూటమి ప్రభుత్వంతో కూడా అదాని రాజకీయంగా కంటే వ్యాపార పరంగానే ఒప్పందాలు చేసుకున్నారు.. అలాగే సౌర విద్యుత్ ఒప్పందాలు కొనసాగుతున్నాయి. స్మార్ట్ మీటర్ల మార్పిడి జరుగుతుంది. సో ఇవన్నీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆయనకు అనుకూలంగా ఉండబట్టే జరుగుతున్నాయి అన్నది వాస్తవం. కాబట్టి ఈ సమయంలో జగన్‌తో ఏకపక్షంగా రాజకీయాలపై చర్చిస్తారని, రాజకీయంగా ఆయనకు దోహదపడతారని అనడంలో ఎలాంటి నమ్మదగిన సమాచారం లేదనే చెప్పాలి. వ్యాపారవేత్తగా అదానీ బలమైన రోల్ పోషిస్తున్నారు. అందులో సందేహం లేదు. ఇదే సమయంలో జగన్ ఆయనకు సహకరించారు దానికీ సందేహం లేదు. ఈ అంశాన్ని ప్రాతిపదికగా తీసుకుని భవిష్యత్తులో జగన్‌కు ఆదాని దోహద పడతారు లేదా బీజేపీతో రాయబారం చేస్తారు అనడంలో మాత్రం అనే అనుమానాలు ఉన్నాయి. ఖచ్చితంగా ఇవి జరిగే అవకాశం లేదని రాజకీయ విశ్లేషకులు గట్టిగా చెబుతున్నారు. ఒక వ్యాపారవేత్త రాజకీయంగా ఏదైనా డబ్బులు సంకూర్చవచ్చే తప్ప మధ్యవర్తిగా పనిచేసే అవకాశాలు తక్కువని పైగా కూటమి బలంగా ఉన్న ఈ నేపథ్యంలో జగన్‌కు అనుకూలంగా వ్యవహరిస్తే ఆయన వ్యాపారాలకు దెబ్బ పడే అవకాశం ఉంటుందని కూడా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

కూటమికి వేకప్ కాల్

విజయవాడ, నవంబర్ 9(జై భీమ్ న్యూస్):

ఆంధ్రప్రదేశ్ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వానికి మేలుకొలుపు లాంటివి. మున్సిపల్, పరిషత్ ఎన్నికల ఫలితాలు అధికార కూటమి వైపు ప్రజలు ఏకపక్షంగా మొగ్గు చూపినట్లు స్పష్టం చేస్తున్నా ఓటు బ్యాంకు ఎంత మాత్రం పెరగలేదన్నది స్పష్టం. 2024 అసెంబ్లీ ఎన్నికల నాటి ప్రభంజనాన్ని గుర్తుచేస్తూ కూటమి క్లీన్ స్వీప్ దిశగా దూసుకుపోతుందని ఆ పార్టీ నేతలు భావించవచ్చు. అయితే వైసీపీ ఓటు బ్యాంకు కూడా ఏ మాత్రం తగ్గలేదు. కూటమి ఓటు బ్యాంకు కూడా పెరగకలేదన్నది కొంత అర్థమవుతుంది. కొన్ని ప్రాంతాల్లో గత శాసనసభ ఎన్నికలకంటే వైసీపీకి అత్యధిక ఓట్ల శాతం వచ్చాయి. దీంతో కూటమి ప్రభుత్వం తాము అమలు చేసే సంక్షేమం, అభివృద్ధి ఒక్కటే సరిపోదన్నది గుర్తించాలి. ఎమ్మెల్యేల అవినీతి, ఇతర అంశాలు ప్రజలపై రానున్న కాలంలో మరింత ప్రభావం చూపే అవకాశాలు లేకపోలేదు. అందుకే ఈ ఎన్నికలు మేలుకొలుపు వంటివనే చెప్పాలి. మొత్తం 13 మున్సిపల్ కార్పొరేషన్లలో 12 స్థానాలను కూటమి కైవసం చేసుకుంది. అలాగే 87 మున్సిపాలిటీలు, నగర్ పంచాయతీలలో 79 కంటే ఎక్కువ చోట్ల కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించారు. పరిషత్ పోరులోనూ అదే జోరు కొనసాగించింది. నేడు వెలువడుతున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ కౌంటింగ్‌లోనూ కూటమి అభ్యర్థులు వందలాది స్థానాల్లో స్పష్టమైన ఆధిక్యంతో దూసుకుపోతున్నారు. ప్రతిపక్ష వైసీపీ కేవలం కొన్ని పరిమిత స్థానాలకే పరిమితమైంది.భారీ విజయాలు దక్కినప్పటికీ, అంతర్గత విశ్లేషణల ప్రకారం కూటమి ప్రభుత్వానికి ఈ క్రింది అంశాలు హెచ్చరికలుగా మారాయి. రాష్ట్రవ్యాప్తం గా కూటమి సునామీ సృష్టించినా, రాయలసీమలోని కీలకమైన అనంతపురం కార్పొరేషన్‌ను వైసీపీ మేయర్ స్థానాన్ని కైవసం చేసుకోవడం కూటమికి పెద్ద షాక్. స్థానిక నేతల మధ్య సమన్వయ లోపం, అసంతృప్తులే ఇందుకు కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. పలు స్థానాల్లో కూటమి అధికారిక అభ్యర్థులపై కూటమికి చెందిన రెబెల్ అభ్యర్థులు రంగంలోకి దిగి గెలిచారు లేదా కూటమి ఓటమికి కారణమయ్యారు.. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా స్పందిస్తూ.. చిన్నపాటి సమన్వయ లోపాల వల్ల కొన్ని సీట్లు కోల్పోయామని, కూటమి ధర్మాన్ని కచ్చితంగా పాటించాలని హెచ్చరించారు. ఈ ఎన్నికల్లోనూ జనసేన పార్టీ పోటీ చేసిన మెజారిటీ స్థానాల్లో అద్భుతమైన విజయాన్ని దాదాపు 100 శాతం స్ట్రయిక్ రేట్ నమోదు చేసింది. ఇది కూటమిలో జనసేన బలాన్ని మరింత పెంచింది. రాబోయే రోజుల్లో సీట్ల సర్దుబాటు, స్థానిక సంస్థల పదవుల పంపకాల్లో ఎలాంటి అసంతృప్తులు రాకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉంది.నవంబర్ నెలాఖరులో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. పట్టణ ఓటర్లు కూటమికి జై కొట్టినా, గ్రామీణ స్థాయిలో గ్రూపు రాజకీయాలు ఎక్కువగా ఉంటాయి. అక్కడ తప్పులు జరగకుండా ఉండాలంటే క్షేత్రస్థాయిలో సమన్వయం మరింత బలోపేతం కావాలి.ఈ ఫలితాలు ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని, అభివృద్ధి-సంక్షేమ పాలనకు ఇచ్చిన నీరాజనాన్ని స్పష్టం చేస్తున్నా ఎక్కడో తేడా కొడుతున్నట్లు కనిపిస్తుంది. అయితే, ప్రతిపక్షం పూర్తిగా తుడిచిపెట్టుకుపోలేదని, అనంతపురం వంటి చోట్ల పుంజుకునే సత్తా చాటిందని ఫలితాలు చెబుతున్నాయి. అందువల్ల, అతివిశ్వాసానికి పోకుండా స్థానిక విభేదాలను పక్కనబెట్టి, ప్రజల సమస్యలపై మరింత దృష్టి పెట్టడమే కూటమి ముందున్న తక్షణ కర్తవ్యం.

డబ్బు కోసం దారుణ హత్య

ఆన్‌లైన్‌లో అమ్మేందుకు బాలుడి అవయవాలు సేకరణ

నిందితుడిని అరెస్ట్ చేసి, అవయవాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

జష్‌పూర్, నవంబర్ 9(జై భీమ్ న్యూస్):

త్వరగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఓ యువకుడు దారుణానికి ఒడిగట్టాడు. నాలుగేళ్ల బాలుడిని అత్యంత కిరాతకంగా హత్య చేసి, అతడి శరీరంలోని అవయవాలను ఆన్‌లైన్‌లో విక్రయించేందుకు ప్రయత్నించాడు. సోషల్ మీడియాలో చూసిన వీడియోల ప్రభావంతో ఈ ఘోరానికి పాల్పడినట్లు నిందితుడు అంగీకరించాడు. ఈ అమానవీయ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని జష్‌పూర్ జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సన్నా పోలీస్ స్టేషన్ పరిధిలోని చల్నీ గొర్రాపథ్ గ్రామానికి చెందిన బసుదేవ్ (27) కూలి పనులు చేస్తూ జీవిస్తున్నాడు. తన సంపాదనతో అసంతృప్తిగా ఉన్న అతడు, సులభంగా డబ్బు సంపాదించే మార్గాల కోసం తరచూ సోషల్ మీడియాలో వెతికేవాడు. ఈ క్రమంలోనే పిల్లల అవయవాలను అమ్మి డబ్బు సంపాదించవచ్చనే ఆలోచనకు వచ్చాడు. నవంబర్ 5వ తేదీన, తన బంధువు కుమారుడైన నాలుగేళ్ల జితేంద్ర రామ్‌ను మాయమాటలతో నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ బాలుడికి మద్యం తాగించి, మత్తులోకి జారుకున్న తర్వాత కత్తితో గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం బాలుడి శరీరాన్ని కోసి కిడ్నీలు, ఊపిరితిత్తులు, కళ్లను వేరు చేసి ఒక ప్లాస్టిక్ బకెట్‌లో ఉంచాడు. మృతదేహాన్ని దుప్పటిలో చుట్టి, గోనె సంచిలో కుక్కి సమీపంలోని మొక్కజొన్న తోటలో నీటి గుంతలో పూడ్చిపెట్టాడు. నవంబర్ 5 నుంచి కుమారుడు కనిపించకపోవడంతో, అతడి తండ్రి రామ్‌జీత్ రామ్ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గాలింపు చర్యలు చేపట్టగా, ఆదివారం గుంతలో పాక్షికంగా పూడ్చిపెట్టిన మృతదేహాన్ని గుర్తించారు. అనుమానంతో బసుదేవ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, అతడు నేరాన్ని అంగీకరించాడు. నిందితుడు ఇచ్చిన సమాచారంతో హత్యకు ఉపయోగించిన ఆయుధాలు, అవయవాలు ఉన్న బకెట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జష్‌పూర్ ఎస్ఎస్పీ లాల్ ఉమేద్ సింగ్ తెలిపారు.

ఏపీలో వరుస ఎన్నికలు

విజయవాడ, నవంబర్ 9(జై భీమ్ న్యూస్):

ఏపీలో వరసగా ఎన్నికలు జరుగుతున్నాయి. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఇప్పటికే ముగిశాయి. దీంతో ప్రభుత్వం మిగతా పంచాయతీ, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు కసరత్తు ప్రారంభమైంది. ఈ మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఎన్నికలు ఒకే విడతలో జరగనున్నాయి. ఈ ఎన్నికలపై రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ అధికారులు స్పష్టమైన గైడ్‌లైన్స్‌ను కూడా ఇవ్వడం జరిగింది.ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సందడి నెలకొంది. ముందు మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు జరగ్గా.. తర్వాత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి. వీటికి సంబంధించిన ఫలితాలు కూడా వచ్చేశాయ్. దీంతో మిగిలిన ఎన్నికలకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇప్పటికే పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ని ఖరారు అయింది. ఇక ప్రాథమి వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఎన్నికల నిర్వహణకు కసరత్తు ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఈ ఎలక్షన్‌ని ఒకే విడతలో నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ ఎ.బాబు శనివారం జిల్లా సహకార అధికారులకు స్పష్టమైన గైడ్‌లైన్స్‌ను జారీ చేశారు.అలాగే ఈ ఎలక్షన్ పనుల్లో ఎలాంటి ఆలస్యం, నిర్లక్ష్యం సహించేది లేదని కమిషనర్ తెలిపారు. కిందిస్థాయి అధికారులకు, ఎంప్లాయీస్‌కి ఎన్నికల నిర్వహణతో పాటు చట్టపరంగా ఉన్న నిబంధనలపై కూడా అవగాహన కల్పించాలని సూచించారు. అంతేకాదు ఆదేశాలు అందిన పది రోజుల్లోగా వెంటనే సంబంధిత కార్యాచరణపై రిపోర్ట్ అందించాలని తెలియజేశారు. దీంతోపాటు రైతు సేవా కేంద్రాల వారీగా ప్రాథమిక ఓటర్ల లిస్ట్‌లను రెడీ చేసి,



'ఈ-పీఏసీఎస్ ఈఆర్‌పీ' పోర్టల్లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా ఓటర్లకు అనుకూలంగా ఉండే పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, సమస్యాత్మక ప్రాంతాలపై ముందుగానే అంచనాకు రావాలని సూచించడం జరిగింది.ఈ కోపరేటివ్ సోసైటీ ఎన్నికలు ఒకే విడతలో జరగనున్నాయి. కాబట్టి దీనికి తగ్గట్టుగా బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి, ప్రింటింగ్ ప్రెస్‌ల లభ్యతపై ముందస్తు ప్లాన్ చేసుకోవాలని కమిషన్ సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌లను గుర్తించి, చట్టపరమైన విషయాలపై పట్టున్న అధికారులను నియమించాలని చెప్పారు. దీంతోపాటు పోలింగ్ సిబ్బంది, జోనల్ అధికారులకు ట్రైనింగ్ ఇవ్వాలని, ఇతర శాఖల ఉద్యోగుల వివరాలను సేకరించాలని కూడా సూచించారు. ఎన్నికల నిర్వహణకయ్యే ఖర్చులను అంచనా వేయాలని అలాగే శాంతిభద్రతల ఏర్పాట్లను పర్యవేక్షించాలని సంబంధిత మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. కాగా ఇప్పటికే రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ ఖరారైంది. ఆ ఎన్నికలు వచ్చే నెల మొదటి వారంలోనే పూర్తి కానున్నాయి.

గ్రామాల్లో సందడి

రాష్ట్రంలో 13 వేల 219 పంచాయతీలకు పోలింగ్, కౌంటింగ్ నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధమైంది. ఈ నెల 13వ తేదీన ఎన్నికల షెడ్యూల్2ని అధికారికంగా రిలీజ్ చేయనున్నట్టు రాఇఅ ప్రకటించింది. దీంతో మళ్లీ పొలిటికల్ హీట్ ఎక్కింది.పంచాయతీ ఎన్నికలను మూడు దశల్లో జరగనున్నాయి. ఈ మేరకు నవంబర్ 13న మొదటి దశ, 16న రెండో దశ, 19వ తేదీన మూడో దశకు నోటిఫికేషన్లను జారీ చేయనున్నారు. తొలివిడతలో భాగంగా నోటిఫికేషన్ 13న విడుదలైతే.. నవంబర్ 17వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుంది. నవంబర్ 26న పోలింగ్ నిర్వహించి.. ఫలితాలను వెల్లడించడం జరుగుతుంది. రెండో విడతలో భాగంగా 16న నోటిఫికేషన్ రిలీజ్ చేస్తారు. నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ నవంబర్ 20. ఇక నవంబర్ 29న పోలింగ్, ఫలితాలు వెల్లడిస్తారు. అలాగే మూడో విడత నోటిఫికేషన్ 19న విడుదల కాగా.. నవంబర్ 23 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుంది. ఫైనల్ పోలింగ్, ఫలితాలను డిసెంబర్ 2వ తేదీన వెల్లడించడం జరుగుతుంది.రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు చాలా కీలకంగానే ఉంటాయి. గ్రామాల్లో ఈ ఎన్నికల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తికరంగా ఉంటారు. ఈ పంచాయతీ ఎన్నికలు అధికారికంగా పార్టీల గుర్తులపై జరగకపోయినా.. కూటమి, వైసీపీ మద్దతుదారుల మధ్యే పోటీ తీవ్రంగా ఉంటుంది. రాష్ట్రంలో కొత్త గవర్నమెంట్ ఏర్పాటైన తర్వాత జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు కావడంతో అధికార, ప్రతిపక్షాలకు ఇవి అత్యంత కీలకం కానున్నాయి. మొత్తానికి పల్లె పోరుకు సిద్ధమైంది.

పరిషత్ ఎన్నికల్లో అంచనాలు తారుమారు



నెల్లూరు, నవంబర్ 9(జై భీమ్ న్యూస్):

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కూటమి పార్టీలకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయి. మున్సిపల్ ఎన్నికల్లో కనిపించిన ఆధిపత్యం పరిషత్ ఎన్నికల్లోనూ కొనసాగడంతో రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. ఉత్తరాంధ్ర నుంచి కోస్తాంధ్ర వరకు, గోదావరి జిల్లాల నుంచి రాయలసీమ వరకు కూటమి అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో విజయం సాధించారు. అధికారికంగా పార్టీ తరఫున బరిలో నిలిచిన అభ్యర్థులతో పాటు టికెట్లు దక్కక స్వతంత్రులుగా పోటీ చేసిన కూటమి నాయకులు కూడా గెలవడం ఈ ఎన్నికల్లో ప్రత్యేకంగా కనిపించింది.సాధారణంగా ఒకే పార్టీకి చెందిన ఇద్దరు అభ్యర్థులు పోటీలో ఉంటే ఓట్లు చీలిపోయి ప్రత్యర్థి పార్టీకి ప్రయోజనం కలుగుతుందని రాజకీయ వర్గాలు భావిస్తుంటాయి. ఈ ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి తమకు అనుకూలిస్తుందని వైసీపీ నాయకత్వం ఆశించి ఉండవచ్చు. అయితే ఫలితాలు మాత్రం అందుకు భిన్నంగా వచ్చాయి. అధికారిక అభ్యర్థితో పాటు రెబల్‌గా పోటీ చేసిన నాయకుల్లో ఒకరిని ఓటర్లు ఆదరించారు. కొన్ని ప్రాంతాల్లో ఇద్దరు కూటమి అభ్యర్థుల మధ్య పోటీ ఉన్నప్పటికీ వైసీపీకి ఆశించిన స్థాయిలో ప్రయోజనం దక్కలేదు.నెల్లూరు జిల్లాలోని ఇందుకూరుపేట, జలదంకి, ఆత్మకూరు, వెంకటాచలం మండలాల్లో ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. వీరంతా తెలుగుదేశం పార్టీనుంచి టికెట్ ఆశించి, అవకాశం దక్కకపోవడంతో స్వతంత్రులుగా బరిలోకి దిగినవారే కావడం గమనార్హం. శ్రీకాకుళం జిల్లాలోనూ రెబల్ అభ్యర్థుల ప్రభావం స్పష్టంగా కనిపించింది. అక్కడ ఏకంగా 16 మంది స్వతంత్రులు గెలుపొందగా, వారిలో అత్యధికులు టీడీపీకి చెందినవారే కావడం పార్టీ స్థానిక బలాన్ని సూచిస్తోంది.తిరుపతి జిల్లాలో ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. వీరిలో ఐదుగురు టీడీపీకి, మరొకరు జనసేన పార్టీకి చెందిన రెబల్ అభ్యర్థిగా ఉన్నారు. కాకినాడలో ఐదుగురు, పిఠాపురంలో ఒకరు, తూర్పుగోదావరి జిల్లాలో నలుగురు టీడీపీ, జనసేన తిరుగుబాటు అభ్యర్థులు గెలిచారు. విజయనగరం జిల్లాలో పరిస్థితి మరింత ఆసక్తికరంగా మారింది. అక్కడ ఏకంగా 28 మంది స్వతంత్ర అభ్యర్థులు విజయాన్ని అందుకున్నారు. కృష్ణా జిల్లాలో కూడా ఎనిమిది మంది స్వతంత్రులు తమ సత్తా చాటారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు అందిన ఫలితాల ప్రకారం 66 స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. తుది లెక్కల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. వీరిలో అధిక శాతం మంది కూటమి పార్టీలకు చెందిన అసంతృప్త నాయకులు కావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. పార్టీ గుర్తుపై పోటీ చేసిన అభ్యర్థులకు మాత్రమే కాకుండా, స్వతంత్రులుగా బరిలోకి దిగిన నాయకులకు కూడా ప్రజల మద్దతు లభించడం స్థానిక రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది.ఈ ఫలితాలు వైసీపీకి మాత్రం ఆశించిన ఊరటనివ్వలేకపోయాయి. కూటమి అభ్యర్థుల మధ్య పోటీ కారణంగా ఓట్లు చీలి తమకు అవకాశాలు వస్తాయని భావించిన నాయకులకు ఫలితాలు నిరాశ కలిగించాయి. స్థానిక స్థాయిలో అభ్యర్థుల వ్యక్తిగత ప్రభావం, ప్రజలతో ఉన్న సంబంధాలు కూడా విజయాల్లో కీలక పాత్ర పోషించాయి. మొత్తంగా పరిషత్ ఎన్నికలు కూటమి పార్టీలకు బలమైన రాజకీయ సంకేతాన్ని ఇచ్చాయి. అధికారిక అభ్యర్థులైనా, రెబల్స్ అయినా కూటమి శిబిరం నుంచే ఎక్కువ విజయాలు రావడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

విశాఖ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లు

హాజరుకానున్న 59 దేశాల ప్రతినిధులు

విశాఖపట్టణం, నవంబర్ 9(జై భీమ్ న్యూస్):



ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగానికి కొత్త ఊపునిచ్చేలా విశాఖపట్నం మరో అంతర్జాతీయ కార్యక్రమానికి సిద్ధమవుతోంది. ప్రపంచ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ప్రభుత్వ ప్రతినిధులను ఒకే వేదికపైకి తీసుకొచ్చే 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ఈ నెల 12, 13 తేదీల్లో జరగనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరుసగా రెండో ఏడాది ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని నిర్వహిస్తుండటం విశేషం. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ అంతర్జాతీయ సమావేశానికి 59 దేశాల నుంచి ప్రతినిధులు, 15 మంది విదేశీ మంత్రులు హాజరుకానున్నారు. మొత్తం 1,250 మందికి పైగా దేశీయ, విదేశీ ప్రముఖులు పాల్గొనే అవకాశం ఉంది. వివిధ దేశాల పారిశ్రామిక సంస్థలు, పెట్టుబడిదారులతో పాటు ప్రముఖ వ్యాపారవేత్తలు కూడా ఈ కార్యక్రమానికి రానున్నారు. సంస్థల మధ్య వ్యాపార భాగస్వామ్యాలు కుదుర్చుకోవడంతో పాటు ప్రభుత్వంతో నేరుగా చర్చలు జరిపేందుకు ఈ వేదిక ఉపయోగపడనుంది. దీంతో రెండు రోజుల పాటు విశాఖలో అంతర్జాతీయ స్థాయి పారిశ్రామిక సందడి కనిపించనుంది.సదస్సు ద్వారా పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విస్తృతంగా కసరత్తు చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలుమార్లు అధికారులతో సమీక్షలు నిర్వహించి, పెట్టుబడుల సాధనపై స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించారు. ప్రధాన సదస్సుకు ముందుగానే అమరావతి, విశాఖపట్నం, తిరుపతి అనంతపురం కాకినాడ ప్రాంతాల్లో ప్రాంతీయ పెట్టుబడుల సమావేశాలు నిర్వహించారు. వీటి ద్వారా వివిధ సంస్థలతో రూ.85,561 కోట్ల విలువైన 195 ముందస్తు అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాలిస్తే సుమారు 1.56 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని అధికార వర్గాలు వెల్లడించాయి.ఈసారి సదస్సులో భవిష్యత్తులో ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. గ్రీన్ ఎనర్జీ, సెమికండక్టర్లు, ఐటీ, ఫిన్‌టెక్, కృత్రిమ మేధస్సు , ఔషధ పరిశ్రమ, క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ రంగాల్లో పరిశ్రమలు ఏర్పాటైతే రాష్ట్రానికి ఆర్థిక ప్రయోజనాలతో పాటు నైపుణ్యం కలిగిన యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. పెట్టుబడుల ప్రక్రియను వేగవంతం చేయడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని కూడా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది.ఈ కార్యక్రమానికి జాతీయ స్థాయిలో ప్రాధాన్యం తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వ ప్రముఖులు కూడా హాజరుకానున్నారు. ప్రారంభోత్సవానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షాముఖ్య అతిథిగా విచ్చేయనుండగా, ముగింపు కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ హాజరుకానున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 11వ తేదీనే విశాఖకు చేరుకోనున్నారు. అదే రోజు రాత్రి విదేశీ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా గాలా డిన్నర్ ఏర్పాటు చేయనుంది.అంతర్జాతీయ అతిథులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను వేగవంతం చేసింది. రవాణా, భద్రత, వసతి, సమావేశ ప్రాంగణాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. గతంలో కుదిరిన ఒప్పందాలను పెట్టుబడులుగా మార్చుకోవడంతో పాటు కొత్త సంస్థలను రాష్ట్రం వైపు ఆకర్షించడం ఈ సదస్సు ముందున్న ప్రధాన లక్ష్యం. ఈ సమావేశం ద్వారా ఏపీకి ఎంతమేరకు పెట్టుబడులు వస్తాయి? ఎన్ని పరిశ్రమలు ఏర్పాటు అవుతాయి? యువతకు ఎన్ని ఉద్యోగాలు లభిస్తాయి? అన్నది ఆసక్తికరంగా మారింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem సామాన్యుడి ఆయుధంగా

నందమూరి బాలకృష్ణ 'దాదా' సినిమా స్పెషల్ పోస్టర్ రిలీజ్



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ తన మోస్ట్ అవేటెడ్ మాస్ ఎంటర్‌టైనర్ 'దాదా'తో ఈ పండగ సీజన్‌లో సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు. బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గతంలో 'వీరసింహారెడ్డి' వంటి విజయవంతమైన చిత్రాన్ని అందించిన బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్ కావడంతో ఈ హై వోల్టేజ్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌పై అంచనాలు మరింత పెరిగాయి. దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఓ ప్రత్యేక ప్రకటనతో పాటు కలర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో బాలకృష్ణతో పాటు బాలీవుడ్ నటి నర్గీస్ ఫక్రీ అలరించారు. ఈ పోస్టర్ ద్వారానే సినిమా ఫస్ట్ సింగిల్ టైటిల్‌ను 'దాదా ధమాకా'గా ప్రకటించారు. ఈ పాటను నవంబర్ 13న విడుదల చేయనున్నారు. లెదర్ జాకెట్, సన్‌గ్లాసెస్‌తో స్టైలిష్, ఫ్లాంబాయంట్ అవతార్‌లో బాలకృష్ణ కనిపిస్తుండగా, అద్భుతమైన అవుట్‌ఫిట్‌లో నర్గీస్ ఫక్రీ గ్లామరస్‌గా మెరిశారు. గ్రాండ్‌గా వెలుగులతో నిండిన బ్యాక్‌డ్రాప్‌లో వీరిద్దరి ఎనర్జిటిక్ పోజులు పండగ వాతావరణాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాయి. దీపావళితోనే వేడుకలు ముగిసిపోవని 'దాదా ధమాకా' రూపంలో మరో మ్యూజికల్ ట్రీట్ అందించబోతున్నామని చిత్రబృందం ప్రకటించింది. ఎస్. తమన్ స్వరపరిచిన ఈ ఫస్ట్ సింగిల్ అదిరిపోయే మ్యూజికల్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించనుంది. ఈ చిత్రంలో మంచు మనోజ్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం సినిమాకు పనిచేస్తోంది. అరవింద్ ఎస్. కశ్యప్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఏఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైన్ నిర్వహిస్తున్నారు. నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. సాయి మాధవ్ బుర్రా సంభాషణలు రాశారు. రామ్-లక్ష్మణ్, రవివర్మ, వి. వెంకట్ యాక్షన్ సీక్వెన్స్‌లను కంపోజ్ చేస్తున్నారు. ఫస్ట్ సింగిల్‌తో పండగ సందడిని కొనసాగించనున్న 'దాదా' చిత్రం డిసెంబర్ 24న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. నవంబర్ 13న విడుదల కానున్న 'దాదా ధమాకా'తో సినిమా ప్రమోషన్స్ మరో ఆసక్తికరమైన దశలోకి అడుగుపెట్టనున్నాయి. నటీనటులు: నందమూరి బాలకృష్ణ, మంచు మనోజ్, కాజల్ అగర్వాల్, నర్గీస్ ఫక్రీ.


ఘనంగా 'శివాలయం' మూవీ టీజర్, పోస్టర్ లాంచ్



తెలుగు ప్రేక్షకులను భక్తిరసంతో అలరించేందుకు మరో ఆధ్యాత్మిక చిత్రం సిద్ధమవుతోంది. భక్తి, ఆధ్యాత్మికత, భావోద్వేగాల సమ్మేళనంగా శ్రీ శివసాయి ఫిలిమ్స్, శ్రీమతి శ్రీ లక్ష్మినర్సింహారెడ్డి చిత్రాలయం సంయుక్త బ్యానర్‌లపై తెరకెక్కుతున్న చిత్రం 'శివాలయం'. ఈ సినిమా టీజర్, పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుక కోసం చిత్ర బృందం ప్రత్యేకంగా శివాలయం సెట్‌ను ఏర్పాటు చేయడం విశేష ఆకర్షణగా నిలిచింది. 'శివాలయం' మూవీ టీజర్, పోస్టర్ లాంచ్ వేడుకలో ముఖ్య అతిథులుగా నిర్మాతలు ఈద (ఇఇఆం) రవి రాజా, సాయిలక్ష్మణ్ అల్లు, నబీ షేక్, పి.నాగలక్ష్మి, కుప్పిలి శ్రీనివాస పాల్గొని చిత్రయూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. సినిమా భారీ హిట్ సాధించాలని ఆకాంక్షించారు. 'రంగస్థలం' ఫేమ్ ఆచంట మహేష్, కాంచన దీప్తిరెడ్డి, ధన్‌రాజ్, సుష్మ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి వెంకట్‌రెడ్డి నంది దర్శకత్వం వహిస్తున్నారు. వెంకట్‌రెడ్డి నందితో పాటు కళ్లెం నర్సింహారెడ్డి నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నటుడు ఘర్షణ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుతం సినిమా నిర్మించి విడుదల చేయడం సవాలుగా మారిన పరిస్థితుల్లోనూ దర్శకుడు వెంకట్‌రెడ్డి వరుసగా సినిమాలు రూపొందిస్తూ ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం అభినందనీయమన్నారు. ఆయన మంచి ప్రతిభావంతుడైన దర్శకుడని, 'శివాలయం' సినిమాను ప్రేక్షకులు ఆదరించి విజయవంతం చేయాలని కోరారు. సీనియర్ నటుడు నాగ మహేష్ మాట్లాడుతూ.. ఈ చిత్రంలో తనకు మంచి పాత్రతో పాటు ఓ పాటలో నటించే అవకాశం కల్పించిన దర్శకుడు వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. సంగీత దర్శకుడు డ్రమ్స్ రాము మాట్లాడుతూ.. ఈ చిత్రంలో మూడు పాటలు ఉన్నాయని, సంగీత దర్శకుడిగా అవకాశం కల్పించిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు తెలిపారు. హీరో ఆచంట మహేష్ మాట్లాడుతూ.. అతి తక్కువ సమయంలోనే చిత్రాన్ని పూర్తి చేయడం ఆనందంగా ఉందన్నారు. నిర్మాత కళ్లెం నర్సింహారెడ్డి గొప్ప వ్యవసాయవేత్త అని, నందమూరి తారక రామారావుతో కలిసి పనిచేసిన అనుభవం ఉన్న ఆయన తమ చిత్రాన్ని నిర్మించడం గర్వకారణమని పేర్కొన్నారు. హీరోయిన్ దీప్తిరెడ్డి మాట్లాడుతూ.. తనకు ఈ చిత్రంలో అవకాశం కల్పించిన దర్శక నిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రేక్షకుల ప్రేమ, ఆదరణ తమకు ఎంతో ముఖ్యమని అన్నారు. మరో హీరోయిన్ సుష్మ మాట్లాడుతూ.. సినిమాలో అన్ని రకాల అంశాలు ఉన్నాయని, ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నటుడు దిల్ రమేష్ మాట్లాడుతూ.. తక్కువ రోజుల్లోనే సినిమాను పూర్తి చేసిన దర్శకుడు వెంకట్‌రెడ్డిని అభినందించారు. తెలుగు నటీనటులు, సాంకేతిక నిపుణులకు అవకాశాలు కల్పించడం సంతోషకరమన్నారు. 89 ఏళ్ల వయసులోనూ ఎంతో నిబద్ధతతో సినిమాను నిర్మిస్తున్న నిర్మాత కళ్లెం నర్సింహారెడ్డికి పాదాభివందనం చేస్తున్నట్టు తెలిపారు. ఈ చిత్రంలో ఘర్షణ శ్రీనివాస్, సమ్మెట గాంధీ, మురం రెడ్డి వెంకటేశ్వర్లు, మధుమతి కొక్కంటి, ముత్యాల ఉమా, చిట్టిబాబు, దిల్ రమేష్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. బ్యానర్: శ్రీ శివసాయి ఫిలిమ్స్, శ్రీమతి శ్రీలక్ష్మినర్సింహారెడ్డి చిత్రాలయం.

ఇడుపు కాయితం" సినిమా నుంచి 'బారాత్ బీట్..' సాంగ్ రిలీజ్

డిసెంబర్ 11న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్న మూవీ



ప్రొడ్యూసర్ బన్నీ వాస్, జీనియస్ డైరెక్టర్ సుకుమార్ తమ బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్ పై ప్రియదర్శి హీరోగా నిర్మిస్తున్న సినిమా "ఇడుపు కాయితం". ఈ సినిమాలో ఫోక్ సాంగ్స్ ద్వారా పేరు తెచ్చుకున్న నటి నాగదుర్గ హీరోయిన్ గా నటిస్తోంది. ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ స్టోరీతో ఎంటర్ టైనింగ్ డ్రామాగా "ఇడుపు కాయితం" సినిమాను యువ దర్శకుడు వంశీరెడ్డి దొండపాటి రూపొందిస్తున్నారు. ఈ సినిమా డిసెంబర్ 11న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు దీపావళి పండుగ సందర్భంగా ప్రేక్షకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ "ఇడుపు కాయితం" సినిమా నుంచి 'బారాత్ బీట్..' సాంగ్ రిలీజ్ చేశారు. మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి అదిరే బీట్ తో 'బారాత్ బీట్..' సాంగ్ కంపోజ్ చేశారు. శ్రీలత (నాగదుర్గ), శ్రీనివాస్ (ప్రియదర్శి) పెళ్లి బారాత్ సందర్భంగా వచ్చే డ్యాన్స్ నెంబర్ గా ఈ సాంగ్ ను రూపొందించారు. ఈ పాటలో నాగదుర్గ మాస్ డ్యాన్స్ స్టెప్స్ హైలైట్ గా నిలుస్తున్నాయి. థియేటర్స్ లో ఈ పాటకు ఆడియెన్స్ స్టెప్స్ వేయబోతున్నారు. నటీనటులు - ప్రియదర్శి, నాగదుర్గ, శివజ్యోతి (తీన్మార్ సావిత్రి), సుజాత (జోర్దార్), చంద్రవ్వ, మౌనిక రెడ్డి, రచ్చరవి, బిత్తిరి సత్తి, అభయ్ బేతిగంటి, మైమ్ మధు, తదితరులు.

మెగాస్టార్ 'కాకా' మూవీ దీపావళి పోస్టర్ రిలీజ్



మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'కాకా'. వీరిద్దరి కలయికలో వచ్చిన బ్లాక్‌బస్టర్ 'వాల్తేరు వీరయ్య' తర్వాత తెరకెక్కుతున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థ ఐఎఐ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె. నారాయణ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా విడుదలైన టైటిల్ గ్లింప్స్‌లో ఆయనను ఆసక్తికరమైన షేడ్స్‌లో పరిచయం చేయడంతో సినిమాపై ఒక్కసారిగా అంచనాలు పెరిగాయి. తాజాగా దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. వర్షంతో తడిసిన వాతావరణంలో, పచ్చని పొలాల మధ్య చేతిలో కొడవలి పట్టుకుని ఇంటెన్స్ గా నిలబడిన చిరంజీవి లుక్ ఆకట్టుకుంటోంది. ఈ పోస్టర్ సినిమా రా అండ్ ఇంటెన్స్ ప్రజెంట్ చేస్తోంది. చిరంజీవి ఫియర్స్ అవతార్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ సందర్భంగా 'కాకా' చిత్రాన్ని 2027 జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో వచ్చే సంక్రాంతి బరిలో 'కాకా' మేజర్ ఎట్రాక్షన్ గా నిలవనుంది. ఈ చిత్రంలో అనస్వర రాజన్, నివేదా థామస్‌తో పాటు బాలీవుడ్ ఫిల్మ్‌మేకర్, నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే అనస్వర రాజన్‌ను 'హార్ట్ ఆఫ్ కాకా'గా ఆమె పాత్ర పేరు 'అమ్ములు పాప'గా పరిచయం చేశారు. అనురాగ్ కశ్యప్ ఈ సినిమాలో భాగం కావడంతో సినిమాపై మరింత ఆసక్తి నెలకొంది. ఈ ప్రాజెక్ట్‌కు టాప్ టెక్నికల్ టీం పనిచేస్తోంది. ఎస్. తమన్ సంగీతం అందిస్తుండగా, విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా, ఆంటోనీ ఎల్. రూబెన్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. కోన వెంకట్, కె. చక్రవర్తి రెడ్డి స్క్రీన్‌ప్లే అందించగా, హరి మోహన కృష్ణ, వినీత్ పొట్లూరి అడిషినల్ రైటర్స్ గా పనిచేస్తున్నారు. భాను-నందు డైలాగ్స్ అందిస్తున్నారు. నటీనటులు: మెగాస్టార్ చిరంజీవి, అనస్వర రాజన్, అనురాగ్ కశ్యప్.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM